
కీర్తనలు

# లక్ష్మీ శారదా గీతములు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్ధికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్ధులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org | Mobile App: Free Gurukul | email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul | Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

# శ్రీ శారదాగీతములు

అను

## స్త్రీల పాటలు.

రచయితలు.

శ్రీ॥ గిడుగు లక్ష్మీకాంతమ్మ

శ్రీ॥ జొన్నలగడ్డ శారదాంబ.

ప్రకాశకుడు

గిడుగు నరసింహము

పెనుగొండ,

పశ్చిమ గోదావరి జిల్లా.

ముద్రితము

# విషయ సూచిక.


గణేశ్వర ప్రార్థన.
లక్ష్మీ-శారదాస్తవము.
గౌరీపూజ పాట.
గౌరీమానసికపూజ పాట.
శ్రీకృష్ణుడు (శ్రీకృష్ణ నీదివ్య).
సీతారాముల సంవాదము.
కీర్తన. (నీలమేఘశ్యామ).
ముద్దుపాట. (మాతృప్రేమ).
ఈశ్వర ప్రార్థన.
శ్రీ రఘురామ కీర్తన.
1. శ్రీ రఘురామస్తవము.
12. అంబపై మంగళహారతి.
13. నలుగుపాట.
14. లాలిపాట.
15. శ్రీరామస్తవము.
16. ఒప్పగింతలపాట.
17. ఒప్పగింతలపాటకు జవాబు.
18. శ్రీకృష్ణుడు మన్నుపాట.
19. గౌరీమంగళ హారతి.
20. ఈశ్వర స్తోత్రము.
21. రాజేశ్వరీస్తవము.
శ్రీరామచంద్ర మంగళహారతి.
శ్రీకృష్ణుని మంగళహారతి.
పాండురంగ కీర్తన.
కీర్తన. (చేరిస్మరింతును-
శ్రీకృష్ణున్ మది)
పార్వతీ మేలుకొలుపుపాట.
శ్రీకృష్ణస్తవము.
28. శ్రీరామ మంగళహారతి.
29. శ్రీకృష్ణ సంకీర్తనము.
30. హరినామ సంకీర్తన.
31. విష్ణుస్తోత్రము.
32. శ్రీరామ స్తవము.
33. అంబ మంగళహారతి.
34. మేలుకొలుపు.
(పార్వతీహృదయేశ)
35. లాలిపాట (శ్రీహరి)
36. రామాయణము.
37. లక్ష్మీ మంగళహారతి.
38. శ్రీరామస్తుతి.
39. శ్రీకృష్ణ సంకీర్తనము.
40 తలంపు-దగ్గరపాట.
41. అంబ మంగళహారతి.
42. బంతులపాట.
43. శ్రీకృష్ణునకు మం[illegible]హారతి.
44. శ్రీరాము[illegible]రతి.
45. తలం[illegible] పాట.
46. త[illegible].
47. భజన తత్వకీర్తన.
48. లాలిపాట.
49. శ్రీకృష్ణ స్తవము.
50. ఉమా-రమా-భారతులకు, హారతి.
51. మంగళహారతి.
(కర్పూరహారతి గైకొను)
52. తత్వము-ఏమి మాయాజన్మమో
53. సరస్వతీ స్తవము. [శివా


CHECKED

54. పార్వతీ మంగళహారతి.
55. శ్రీరామ మంగళహారతి.
56. బువ్వంబంతి పాట.
57 తత్వము. (ముప్పుతప్పాదే జీవా)
58. అత్తవారింటికి అంపుపాట.
59. కట్నములపాట.
60. దశావతారములు.
61. కీర్తన (రామా నిన్నేనమ్మితి)
62. అత్తవారింటికి పంపుపాట.
63. మనోతత్వము.


International Telugu Institute Library Hyderabad

# [illegible]ప్పుల పట్టీ.

| పు[illegible] చరణము. | | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| 1 | 1 | శారద-గీతములు | శారదా-గీతములు. |
| 20 | 9 | వర్ధిల | వర్ధిల్ల |
| 35 | 1 | నావేను | మ్రా, వేను. |
| ,, | 3 | బెటెదను | బెట్టెదను. |
| 40 | 5 | శుభకరంబా | శుభకదంబా. |
| 58 | 2 | లోలామా | లలామా. |
| 60 | 2 | సగుణాపేతకు | సుగుణోపేతకు. |
| 89 | 6 | మృచ్ఛ్య | మ్రుచ్చు. |
| 89 | 15 | చాపకరణీ | చాపకరణి. |
| | | లక్ష్మిశారదాది | లక్ష్మీశారదాది |

# విజ్ఞప్తి.

1. ప్రచారమునందు, పలువిధ్యములగు గీతములు, కృతులు, తత్వములు, మొదలగునవి లేకపోలేదు. అయినను భక్తిరసభావ ప్రభావోపేతములై, నిత్యకృత్యోపయుక్తములై, హృదయానందకరములగు గీతాలంకారములు, భాషాయోషామ తల్లి కింకెన్నిటినిచ్చినను, రసగ్రహణ పారీణులకానందదాయకములే యని మా యభిప్రాయము. ఆంధ్రభాషామ తల్లికిట్లు మా శక్త్యనుసారము సేవజేయుటయు, అస్మన్మనోభావ ప్రేరితములైన గీతములను మా సోదరీమణుల యుపయోగార్థ మిచ్చుటయు, నీ చిన్ని గ్రంథమును ప్రచురింప మమ్ము ప్రేరేపించినది.

2. ఇందలి గీతములు మా స్వానుభవ మనోభావ జనకములు. భక్తిజ్ఞానహితబోధకములు. హిందూబాలికా సుందరీమణుల కత్యంతోపయుక్తముగను, మనోల్లసితములుగను నుండగలవని మా నమ్మకము.

3. గీతములను పాడుటకు తగు వరుసలను, చాలాభాగము స్వరములను కూడ నిచ్చియున్నాము. కొద్దిప్రయత్నముతో చక్కగ పాడగల్గుట కవకాశముల నిచ్చియున్నాము. మా సోదరీమణుల నిత్యోపయోగార్థము సరనోచితములగు,

పూర్వకవి విరచిత శ్లోకములను కొన్నిటిని యనుబంధము నందు బొందుపఱచి యున్నాము.

4. ఈ, మాచిన్ని గ్రంథమునందుగల గీతములను మా సోదరీమణు లత్యాదరముతో గ్రహింతురు గాక!

చ॥ విమల, సుధీవి, శారదలు•విశ్రుతకీర్తులు, భక్తితత్పరుల్।
సముచితభావశో,భితులు•సత్య సుశీలురు, నీతికోవిదుల్।
రమణులు, సాధు శ్రీయుతలు • రంజిత, సంతసమొప్పనీ
పద్యా। లమరగ బాడుకొన్న,నదె •యాదరమున్ కడు
సంతసంబగున్॥

పెనుగొండ.
1—2—1931.

బుధజన విధేయులు,
శ్రీమతులు లక్ష్మీశారదలు.

శ్రీ

# లక్ష్మీ-శారదా
## స్తుతి
# పద్య రత్నావళి.

### సరస్వతీ స్తోత్రము.

చ॥ కరుణను జూడుమమ్మ, మము ♦ గాఢపుకూరిమిని, గావు
మమ్మ, మా। పరసుగుణాకరీ వనుచు ♦ వారక సేవలు
జేతుమమ్మ, నీ। వరమరలేక మమ్మెపుడు ♦ నాదరమొ
ప్పగ జూడుమమ్మ, ఓ। పరమదయాకరీ, సుజన♦పావని,
మానిని, భారతీమణీ॥

ఉ॥ చక్కని చుక్కవౌగదవె ♦ చల్లనితల్లి, కృపామతల్లివౌ।
మక్కువజూడగా గదవె♦ మంజుల వాగ్విభవంబునీగదే।
చక్కని భావయుక్త పద ♦ సౌరభశోభిత సొంపునీగదే।
వాక్కులవాణి, వీణకర ♦ పల్లవపాణి, సుశుంభభాషిణీ॥

ఉ॥ భావములందగా, మధుర♦భాషణముల్ నయసేయుమమ్మ
ఓ,। పావని, నీదుపాదముల♦బాయక నెప్పుడు గొల్చుచుం
దు, నిన్,। భావమునందు నిల్పుకొని♦భక్తిగ సేవలుజేతు

మెప్పుడున్,। భావపదాంచిత స్ఫురణ ♦ భాసురభాషల నిమ్ము, భారతీ॥

ఉ॥ ప్రీతిగ జూడుమమ్మ, నిను ♦ ప్రేమను బిల్చితిమమ్మ, మామదిన్,। యాతతభక్తి గొల్చెదము♦యాదర మొప్పగ గారవింపుమా,। నీతనయుల్ సదామదిని♦నెమ్మిభజించెదరమ్మ నిన్ను, ఓ। గీతివిశారదా, విమల♦కీర్తి సుశోభిత, భారతీసతీ॥

ఉ॥ పాలనజేయుమమ్మ మము♦భారతి, మాదగు వాక్కునందునన్,। లీలగ నుండుమమ్మ, యువి♦లీలగ బల్కగజేయుమమ్మ, మా,। యాలనలందు మమ్మ, యిక♦ యాలసమెందులకమ్మ, నీదరిన్,। దాలిచిగావుమమ్మ,దయ♦తెప్పక జూడుమ భారతీసతీ॥

ఉ॥ అమ్మ నినేదలంచితిని♦యాదర మొప్పగ జూడుమమ్మ, నే। నిమ్మహిలో నినుఁగ కరిము♦నిమ్ముగ నమ్మితి నామదిఁగ, సదా। నమ్మి భజించితిఁగ, వినుమ ♦ నామెడ నీదగు, ప్రేమ జూపుమా। అమ్మకృపాకదంబవు గ♦దమ్మ ద,యాంబుధి రత్నమీ వెగా॥

ఉ॥ మంజులభాషిణీ నిను స♦ మంజసలీల దలంచితిఁగ మదిన్। కంజదళాయతాక్షి యిదె♦గై కొను మంజలి. నాదునాలుకఁగ రంజితలీల నిల్చి, విమ♦లంబగు పల్కులజిల్కు మ

మ్మ, నన్। రంజిల జేయుమమ్మ, కవి♦ రాజ విరాజిత,
భారతీసతీ॥

ఉ॥ హస్తమునందు వీణయును♦ హారము కంఠమునందునున్ ,
సదా పుస్తకపాణ్వై, విబుధపూజిత, సేవిత, పూవుబోణి,
మా।చిత్తములందు నిల్పెదము,♦జేర్పుమ సోదరి, నీలవేణి,
మాహస్తము లిందు మోడ్చితిమి ♦ అమ్మ దయామతి,
భారతీసతీ।

శా॥ భాషాప్రౌఢి మొకింతలేదు ఘనమౌ♦భావంబులున్ లేవు,
యు। న్వేషింపన్ కడుప్రజ్ఞలేదు ♦ వినుమీ వేషంబు, నీ
సౌరభో। ఛ్వాసంబున్ కడుప్రజ్వరిల్లి మదినా ♦ వేశింప
పద్యంబులన్,। భాషింపన్, మదినిచ్చగల్గి, లిఖియిం♦పన్
జాలితిన్, భారతీ॥

ఉ॥ ఉల్లమురంజిలున్, నిజమ♦నోల్లసభావ సమంజసంబులున్,
సల్లలితాస్వభావరస♦సౌరభ, శోభలమించు వాక్సుధం,।
బల్లనజిల్కు పల్కులను♦నందగజేయుగ, లక్ష్మిశారదల్,।
తల్లి, కృపామతల్లి, నినుదల్చుచు నుందురు గాదె, భారతీ॥

## —♦ లక్ష్మీ స్తోత్రము. ♦—

శా॥ మాతా బ్రోవుము, మాదుకల్ప కుజమా♦మత్తేభయానా
సదా। నాతీ,గావుమ నీసుతల్ కరుణతో ♦నారాయ
ణీమాధవీ। దాతా, శ్రీయుతరంజితా, శ్రితదయా♦దాతా
మనోల్లాసితా। మాతా, మమ్ములగావరావె,దయతో♦
మాతా జగత్సేవితా॥

మ॥ కమలంబందున నుద్భవించితివిగా♦కంజాయతాక్షీరమా
రమయుంచున్ సురలెల్ల నిన్ను మది ను♦ల్లాసంబుగా గొ
ల్వగన్। క్షమగై సేయుమటంచు గొల్చెదము, శ్రీ♦ సత్య
స్వాగరూపీదయన్। మము గాపాడుము, మాత,యో, ముని
నుతా♦మాతా జగత్సేవితా॥

చ॥ శ్రితజనపావనీ, విమల♦ శ్రీకరి, శ్రీధరి, యాదరింపుమా,।
నతులొనరింతు రమ్మ, నిను♦నమ్మిన సేవకులమ్మ, నీద
యన్,। సతతము గోరిరమ్మ, మది♦ సంతతభక్తి నిగొల్తు
రమ్మ, నీ। వతులిత శ్రీలనీయు, భవ♦ దాశ్రితలీ, యిల
లక్ష్మిశారదల్॥

## —♦ శ్రీ కృష్ణ స్తోత్రము. ♦—

శా॥ నేరంబేమి యొనర్చితిన్, వరగుణా♦నీరేజ పత్రేక్షణా,
భారంబంతయు నీదెగా,వయకరా♦భద్రాకరా, శ్రీకరా

కారుణ్యాంబుధి, గావవే, గుణనిధీ♦గాంభీర్య దర్పాంబుధీ
ఏరీ నీసరివారు లేరికను, మా♦కీరేడు లోకంబులన్॥

శా॥ శ్రీకృష్ణా, కరిరాజమిత్రవరదా ♦ శ్రీద్వారకాధీశ్వరా,।
లోకంబంతయు నీవెగా, గుణనిధీ♦లోకేశ్వరా, శ్రీధరా,।
నాకాధీశ్వర సన్నుతా, మునినుతా♦ నారాయణా, యచ్యుతా। నీకే మ్రొక్కితి, నన్నుగావుమనఘా♦ నీసేవ జేతున్ సదా॥

ఉ॥ ఫాలమునందు కస్తురియు ♦ బాదములందున గజ్జలున్, సదా। కేలను కంకణంబులును♦కేళిగపింఛము జిందులాడగన్,। మేలుగ గొల్లకన్నియలు ♦ మెప్పునజూడగ నృత్యమాడుచున్,। ఖేలనమాడుచున్ మిగుల♦గేరుచు నొప్పెడు కృష్ణుగొల్చెదన్॥

చ॥ గళమున హారముల్ గదల♦కంజదళాక్షుల యిండ్లలోపలన్,। కలకల నవ్వుచున్, పెరుగు♦కవ్వల దండిగ గ్రుమ్మరించుచున్,। చెలువుగ వెన్నముద్ద, నర♦చేతను నుంచుక, చెండునాడుచున్,। ఘలుఘలు గజ్జలందియలు♦ఘల్లననాడెడు, గృష్ణుగొల్చెదన్॥

చ॥ శ్రితజనపావనా, విమల ♦ శ్రీధర, యాదరింపుమా,।
నతులొనరింతురయ్య, నిను♦ నమ్మిన సేవకులయ్య నీదయన్,। సతతము గోరిరయ్య, మది♦ సంతతభక్తినిగొల్తురయ్య, నీ। వతులిత శ్రీలనీయు, భవ♦దాశ్రిత, లీయిల, లక్ష్మిశారదల్॥

# శ్రీ రాజరాజేశ్వరీ దండకము.

శ్రీ రాజరాజేశ్వరీ, కాశికాధీశ్వరీ, దేవదేవేశ్వరీ, ధర్మ నిష్ఠాకరీ, లోకరక్షాకరీ, గౌరికాత్యాయనీ, మాత, దాక్షా యణీ, తల్లి శ్రీపార్వతీ, నమ్మితిన్, గొల్చితిన్, నిన్ సదా సేవింతు, నిన్ సదాపూజింతు, నిన్ సదా నేదల్తు, నీదయన్ జూపుమా, నీదరిన్ జేర్చుమా, సత్యసంధాయనీ, సత్యస్వ రూపిణీ, నిత్యసంతోషిణీ, సర్వసౌఖ్యంబులున్, చాలగా విద్యలున్, మాకిమ్ము మాతల్లి, మాపయిన్ కృపజల్లి, మాతల్లి నీవెగా, సౌభాగ్యముల్ గూర్చి, సత్యంబుచేకూర్చి, ధైర్యంబు మాకిచ్చి, శాంతి తేజంబులున్, నిత్యసంతోష ముల్, గూర్పుమో మాతల్లి, దివ్యతేజోమన్విణీ, కీర్తివిస్తారిణీ జ్ఞానసంధాయనీ, దీనమందారమా, మామకాధారమా, సర్వభూతంబులున్, జంతుజాలంబులున్ నీశక్తిచే గాదె, నిత్యంబు వర్ధిల్లుచుండున్, మహాయోగమాయా మహాదివ్య తేజా, సదాయక్షరక్షా, సదాశిష్టరక్షాకరీ, భవల్లక్ష్మీన తీరక్షు ణాదీక్షు .శ్రీశారదా, రక్షణాదక్షు, ప్రత్యక్షమాహేశ్వరీ యాదిగర్భేశ్వరీ, సకలభువనేశ్వరీ, పార్వతీ, శాంకరీ, శుభకరీ, జయకరీ, నమస్తే నమస్తే నమః॥

శ్రీ లక్ష్మీశారదలు.

# భా ర త - స్త వ ము.

"తల్లీ యిపుడే పోవుచున్నా-సీతా-రాముల నిటకూ" అనుపాటవరుస.

పాట.

పల్లవి:—

1. మాతాభరతా ♦ మాతాగొనుమా ♦ జోహారూ ♦ లివె
గైకొనుమా |మాతా|

అనుపల్లవి:—

శాంతస్మితవద ♦ నోజ్వలవిలసిత ♦ శశిరభూషితయా
నోతల్లీ |మాతా|

చరణము:—

2. చారుశారదా ♦ చంద్రికాద్యుతులతో ♦
నీరదశ్యామా భ్ర ♦ రుచిర దీప్తులతో ♦
రంగద భంగతరంగ ♦ సమన్విత ♦
తరళ తరంగిణీ ♦ యుతహా మాతా |మాతా|

3. హీరాళీనిభ ♦ తారాళీయుత ♦
నీలనిర్మల ♦ నభోవితా నద్యుత ♦
విపులరత్నాకర ♦ మేఖల పరివృత ♦
విలసితమగు నో ♦ భారతమాతా |మాతా|

4. పుష్పఫలాన్విత ♦ వృక్షరాజముల ♦
మధురమంజుల ♦ శకుంతగానముల ♦
కుసుమసౌరభాన్విత ♦ మారుతముల ♦
పులకితవతియా ♦ భారతమాతా |మాతా|

5. పూతకాంత ♦ శమంత సమన్విత ♦
వీతరాగశా, పాయుధ ♦ విలసిత ♦
శాంతి ప్రశాంతి ♦ నిలయవనాన్విత ♦
ఖ్యాతిత యగు నో ♦ భారతమాతా |మాతా|

6. నిగమ సముదయ ♦ ధ్యానముఖరిత ♦
ధరాధర సుందర ♦ దరీవిలసిత ♦
గగన చుంబిత ♦ నగవిరాజిత ♦
విపులో జ్వాలయుత ♦ భారతమాతా |మాతా|

7. విద్వజ్జన శూర ♦ శిఖామణి విలసిత ♦
సాహిత్య సల్లలిత కళాన్విత ♦
స్వార్థత్యాగ ♦ మహాశయ శోభిత ♦
ప్రిభావతియగా నో ♦ భారతమాతా |మాతా|

8. విశ్వఫాల ♦ విలసిత ప్రభాన్విత ♦
రత్నగర్భ భూప్రాంత ♦ సమన్విత ♦
సుందర సస్య,వసుంధర శోభిత ♦
విలసితయగునో ♦ భారతమాతా |మాతా|

9. మహిత హేమద్యుతి ♦ మణిగణభూషిత ♦
రాజితగుణమణి ♦ రంజిత శ్రీయుత ♦
లక్ష్మీశారదనుత ♦ హైమవతీ నిభ ♦
కాంతామణియుత ♦ కాంతాభరతా |మాతా|

శ్రీ లక్ష్మీశారదలు.

శ్రీ

# లక్ష్మీ శారద-గీతములు.

## ప్రథమ భాగము.

### 1. గణేశ ప్రార్థన.

“మంగళం బినంగవైరి-మంగళాగొనంగదే”-అను పాటవరుస.

పాట.

ప॥ 1. వందనంబిదే, గణేశా ♦ ఇందు ధరసునందనా ♦
ఇదే ఎఎఎఎ-నా,వందనంబునందుమా-నీ;విందుధర,సునందనా

అ॥ నారాయణనామమంత్రం ♦ నమ్మిభజించితి-నా
అఅఅఅ ♦ వందనంబునందుమా ♦ ఇందుధర సునందనా.

2. అందముగ నుండ్రాళ్లునీకు ♦ ముందుగా నేనుంచితీ
ఇందీవరశ్యామాంగితనయ♦పొందుగా భుజింపుమా ♦
న అఅఅఅ వందనంబులందుమా.

3. పంచదారా ♦ మంచిపాలూ ♦ యెంచి నీకిదె నుంచితీ.
పంచభక్ష్యభోజ్యములను ♦ పరమదయతో గొనుచు ♦
స అఅఅఅ వందనంబులందుమా.

4. శరణునయ ♦ కరుణాగణేశా ♦ అగణితసుగుణాకరా-
వరద, లక్ష్మీశ్రీ ♦ శారదనుత ♦ వందితబుధసేవితా
న అఅఅఅ వందనంబులందుమా.

## 2. లక్ష్మీశ్రీ, శారదస్తవము.

“సాధుజనావన రామా” అను పాట రసు.

పాట.

ప॥ జయజయ, లక్ష్మీశ్రీ♦శారదలారా♦రమణూ, లా, రా♦
మా, మనసా,రా♦
మరువక గొల్చెదమమ్మాశ్రీ ♦

చరణము.

1. వీణాపాణీ ♦ వాణీపద్మజ ♦ రాణీ ♦ నీలవేణీ♦ శుకవాణీ
కల్యాణీ ♦
విద్యల నొసగు సువాణీ ♦

2. కాంతలపాలిట♦కల్పకవల్లీ♦తల్లీ♦గుణవల్లీ♦ కృపజల్లీ♦నాతల్లీ
దయను జూపుమా తల్లీ♦

3. అమ్మాశ్రీ భారతి ♦ ఆశ్రితపోషిణీ♦ అమ్మా♦ వరమిమ్మా♦
గైకొనుమా-వందనమూ ♦
వరసుగుణాకరవమ్మాశ్రీ.

4. కాంతా, రత్నా॰కరవరపుత్రీ॰కరుణా॰కర, భరణా॰నీ,
చరణా ॰ శ్రితలామయా—
కరుణజూడు మాయమ్మా.

## 3. గౌ రీ పూ జ పా ట.

దర్బారు రాగము—చతురశ్రగతి తాళము.

"రాజరాజేశ్వరీ, దేవీ. కన్యాకుమారీ" అను పాటవరుస.

### స్వరము.

పల్లవి:—

రి దా ద ద, ద ప పా, ప మ మ పా, మ ప దా ప,
శ్రీ ఈ జ గ, ది ఇ ఈ, శ్వ అ రి ఈ, క అ శీ వి,

ద ప మ గ గ రి రీ–రి గా రీ స, సా, రీ ప
శ్వే ఎ ఎ ఎ శ్వ అ రీ–క రూ ణిం చు, మా, హే శ్వ
మ గ రి గ రి సా,
రి ఇ ఇ ఇ ఇ ఈ,

అనుపల్లవి:—

రి మ రి మ ప, ద స ద స రి స రీ, గ మా రి స సా,
కో ఒ ఒ రి న, వ అ అ అ రి ఇ కీ. కో ఓ ఒ ర్కొ లీ,

స ద స స ద ప పా, ద రి స రి, స ద స ద ద ప పా

శ్వే ఎ ఎ ఎ త అ ల్లీ- శ్రి త జ న, క అ ల్ప అ త అ ల్లీ.

పా, మ ప స, ప మ గ రి మా, గ రి సా.

నా, పు ఉ జ, లం ఉ దు ఉ మా, త అ ల్లీ.

పాట.

1. శ్రీజగదీశ్వరీ♦కాశీ, విశ్వేశ్వరీ, శరణంటి మాహేశ్వరీ ♦
కోరినవారికీ, కోర్కెలిచ్చే తల్లీ.
శ్రితజన కల్పవల్లీ, నీ, యాశ్రితల మమ్మా, తల్లీ ♦

2. పసుపు కుంకుమచే నీ, పాదపూజ జేసేదా, పార్వతీ
గైకోగదే ♦
పాపములెల్లా దోలీ, పాలింప రావమ్మా-
పావనీనాదూ పూజా, పొందుగా గైకొమ్మా ||శ్రీజగ||

3. అంబశర్వాణీనీ, కర్ఘ్యమొసగెద, అబలనునన్, గావుమా
ఆదిదేవు నీసతి, ఆనందదాయనీ
· అభయదానమిచ్చి-అంబనన్ గావుమా ||శ్రీజగ||

4. బంగరుబొమ్మా, పారుజాతాములతో, పాదముల్ పూ,
జించెదా ♦
పాదముల్ పూజించి, పావన మొందెదా,
నా, భవములానెల్లా బాపు, పరమదయానిధీ||శ్రీజగ||

5. సర్వమంగళానీకు ♦ చందనమలదెద ♦ సర్వేశ్వరీ
గైకొనుమా ♦
సంతోషమున నీవు ♦ సకల సౌఖ్యములిచ్చి ♦
సర్వదా గావుమమ్మా ♦ సత్యస్వరూపిణీ ||శ్రీజగ||

6. దక్షపుత్రిక, నీవ,నుక్షణమునన్ బ్రోచి ♦ ప్రదక్షణము
చేకొను ♦
పక్షములుంచకు,నే ♦ లక్ష్యముతో గందూ
సాక్షాత్కరించి బ్రోవు, దాక్షాయణీమమ్మ||శ్రీజగ||

7. సృష్టిరక్షకి, నే సా ♦ ష్టాంగ మొనర్చెద దృష్టినా,
పైనిడి ♦
కటాక్షము చూపుచు, కరుణ నాపై జూపి ♦
వరముల నొసగుమా ♦ వరద కాత్యాయనీ ||శ్రీజగ||

8. ఆదిమహాలక్ష్మీ నా ♦ అక్షతలందుకుని ♦ రక్షించు జగదీ
శ్వరీ ♦
లక్ష్యముతో నీ ♦ కటాక్షము కొరకై
నీ, రీక్షించుచుంటినను ♦ రక్షింప రావమ్మ ||శ్రీజగ||

9. వారిజాక్షీ నీకు ♦ వస్త్రము లివిగో ♦ వందనము
గైకొనుమా ♦
వందనమంటి నమ్మా ♦ వనితశంభుని కొమ్మా ♦
జాలముశాయక ♦ దరిశన మియ్యావమ్మా ||శ్రీజగ||

10. పరమేశురాణీ ♦ పంచభక్ష్యములతో ♦ ఫలాహార మిడితినీ ♦
పేర్మితో గైకొని ♦ కోమలాంగీ ♦ నా ♦
కోరిక లెల్లాదీర్చా ♦ వమ్మ, భువనేశ్వరీ ॥శ్రీజగ॥

11. నీరజపాణీ ♦ నీ. తాంబూల మిదిగో ♦ నీరజాక్షీ, గైకొనుమా ♦
నీలకంఠురాణీ ♦ నిత్యకల్యాణీ ♦
నిత్యకల్యాణముల్ ♦ నీవొసగు మమ్మా ॥శ్రీజగ॥

12. మహాదేవురాణీ ♦ మంత్రపుష్ప మిదిగో ♦ మంగళాంబా, గైకొనుమా ♦
మరువకు మమ్మా ♦ మధుర మీనాక్షీ ♦
కాశివిశాలాక్షీ ♦ కాంతలక్ష్మిమ్మ, శారదలన్ ॥శ్రీజగ॥

## 4. గౌరీ-మానసికపూజ-పాట.

దర్బారు, రాగము. చతురశ్రగతి తాళం.

(పై పాట వరుస.)

1. శ్రీజగదీశ్వరీ ♦ కాశీవిశ్వేశ్వరీ ♦ కరుణించు, మాహేశ్వరీ ♦
మానసికపూజ ♦ మరువక నేజేతు ♦
నీరద శ్యామాంగీ ♦ నీరజభవసఖి ॥శ్రీజగ॥

2. నాదుచేతో మందిరము ♦ పూతము గావించి ♦ నాదు
హృత్ సింహాసనమును ♦
ఆసీనగావించి ♦ వినయగరిమా ♦
పూజలొనర్చెద ♦ భక్తి సుమములతో ।శ్రీజగ।

3. వినయ విధేయతా ♦ ర్ఘ్యపాద్యము లిచ్చి ♦ అనయము
సేవించెద ♦
శాంతి సత్యాభరణా ♦ లంకృతి గావింతు ♦
భువనైక పోషిణీ ♦ ముక్తి ప్రదాయనీ ।శ్రీజగ।

4. పంచేంద్రియములు ♦ పంచామృత మిచ్చెద ♦ నాచిత్తమే
దక్షిణ మిచ్చెద ♦
ధైర్యస్థైర్యముల్ ♦ నా, హృద్యమందిడి ♦
ఆత్మనైవేద్యము ♦ అర్పణ జేసెద ।శ్రీజగ।

5. శమదమహారిద్రి ♦ కుంకుముల్ చేసెద ♦ చరణముల్,
పూజించెద ♦
సుజ్ఞానదీపము ♦ జ్ఞానసంధాయనీ ♦
సద్బుద్ధి వందనము ♦ సర్వేశ్వరీ గొనుమా ।శ్రీజగ।

6. ప్రేమమాల్యములు ♦ స్వగళసీమనుంచెద ♦ ప్రీతితో
గైకొనుమా ♦
అనురాగచందన ♦ మలదెదనమ్మా ♦
సంతసవీడెము ♦ సతతము గైకొమ్మా ।శ్రీజగ।

7. విమలగుణహారతి ♦ వినయముతో నిచ్చెద ♦ విశ్వాస
వింజామర వీచెద ♦
మోదతిలకము ♦ నీ, ఫాలమందుంచెద ♦
పండితపోషిణీ ♦ పాపసంహారిణీ |శ్రీజగ|

౮. మహదానందము ♦ మంత్రి పుష్పమిచ్చెద ♦ వీక్షు
ణాక్షత లందుమా ♦
రక్షించు మమ్మా ♦ నీచరణముల్ నమ్మిన ♦
లక్ష్మి ♦ శారదలు ♦ నీ, ఆశ్రితలేనమ్మా |శ్రీజగ|

## ౫. శ్రీ కృష్ణుడు.

"ఈ రమ్యనగర మేలీరున జొచ్చి కంసారి మందిర మెట్లు గాంతును."
అను పాట వరస.

### స్వరము.

ప పా ప - ప దా పా - మ మా మా మ - మ పా మా
రీ గా మా - గా రీ సా - రి గా మా - రి గ మా -
మా ని నీ - ని దా పా - దా పా - ని ద నీ పా పా పా-
మా పా - రి గ మా -

పాట.

1. శ్రీకృష్ణ నీదివ్య ♦ చరణార విందములు ♦ చేరినేగొల్చు
చు నుంటినీ ♦
ఏ రీతిని ♦ దయజూచెదో ♦
న, న్నేరీతిని ♦ కరుణించెదో ♦ ।శ్రీకృష్ణ।

2. అంధకారమునందు ♦ గుందుచున్న నన్ను ♦ ఆదరించి
కరుణించవా ♦
ఆదరించి ♦ కరుణించవా ♦
న, న్నాదరింపవా ।శ్రీకృష్ణ।

3. ఏకాలమందున ♦ నీపాద పూజనే ♦ నెల్లపుడు మరువక
జేతును ♦
ఆ, కరిని ♦ గాపాడిన రీతిగా ♦
కాపాడి ♦ దారిజూపవా ।శ్రీకృష్ణ।

4. అలనాడా ద్రౌపతికి ♦ వలువలిచ్చిన రీతి ♦ వరములిచ్చి
నన్ను బ్రోవవా ♦
వరము లిచ్చి నన్ను బ్రోవవా ♦
కరుణతో నను ♦ గాపాడవా ।శ్రీకృష్ణ।

5. కాంతల గాచేటి ♦ కమలనాభ, లక్ష్మి♦ కాంతా శార
దలక్, బ్రోవవా ♦
కాంతా శారదలక్ బ్రోవవా
కరుణించవా ||శ్రీకృష్ణ||

## ౬. సీ తా రా ము ల స ం వా ద ము

"బాల నాతో రావలదు" అను పాట వరస.

### స్వరము.

పల్లవి:—

సా స నీ స – పా ప మ మ ప –
కాం త నా తో – రా వ ల ద అ –
గా గా రి స నీ స –
కాం తా ర ము నా కు –

అనుపల్లవి:—

మా మా రి మ – రి మ పా పా – మ ప ప నీ ప –
కా ం తా ర అ – ము న నుం డ – గ ల వె నీ వు –
ప ని ని ప స స –
కా ం త వి ను మ –

రీ రీ రీ - స రి మ రీ స - ని స రి సా ని -
నా తీ నీ - వ డ వు లం దు - స ను వ జా ల -
ప ని ని సా స -
వ బ ల వీ వు -

చరణము:—

పా పా పా - మ ప ని పా మ - మా మ మ మా-
కాం తా రం - బై ఇ న నే మి - కాం తు ని తో -
రి మ మ పా ప -
ను ం డ నా కు -

దా ద దా ద - ప ద ని దా ప - మ ప ని పా మ -
కాం త లె వ్వ - రై ఇ న గా ని - కాం తు బా సి -
రి మ మ పా ప -
యుం డ గ ల రే -

రి మ మ మ మ రి-రి మ మ ప పా - రి మ ప ని పా -
వ ల ద ని వ ఆ-రి ం ప కు మా - వ ల్ల భ నా -
ప ని ని స సా -
మొ ర వి ను మా -

రీ రీ రీ రి స రి మ రీ స-ని స రి స నీ-
వా రి జా క్ష కృ ప ను జూ చి-వె ం ట గొ నీ-
ప నీ సా - సా స నీ స -
షా ౦ మా్మ - నా థ నీ తో -

పా ప మ మ ప - గా గ రి స రి నీ స -
గొ ని పో ం మ్మ - నా తి ని వె ను వెం ట -
స స నీ పా మ -మ ప మా రీ రి- రి గా రీ స -
కృ పా పూ ర్ణ -ద య ఆ రా మ- ద యా లిం చి -
ని స గ రీ -
బ్రో వు మా -

పాట.

పల్లవి:—

1. కాంత నాతో రావలదు ♦ కాంతారంబునకు ♦

అనుపల్లవి:—

కాంతారంబుననుండగ ♦ గలవె నీవు ♦ కాంత చెప్పుమ♦
నాతీ♦నీవడవులందు♦నడువజాల వబలవీవు |కాంతనాతో|

చరణములు:—

2. కాంతారంబైననేమి ♦ కాంతునితో నుండనాకు ♦
కాంత లెవ్వరైన గాని ♦ కాంతు బాసి యుండగలరె ♦
వలదని వారింపకుమా
వల్లభ నా మొరవినుమా
వారిజాక్ష కృపను జూచి ♦ వెంటగొని పోవమ్మా ♦
నాధసీతో గొనిపోమ్మా ♦ నాతిని వెనువెంట ♦

3. ఝుంకారంబుగ వీచు ♦ జంఝామారుతములను ♦
జానకి నీవు వినగలవే ♦ చానాకారడవులందు ♦
చరియింపగలవె నీవు ♦
నారీ, నా పలుకులు విని ♦
బాలయింటనుండి నీవు ♦ భక్తిమీర నీయత్తల
నతివా పూజింపుమా ♦ కాంత నాతొ రావలదు ♦

4. జంఝామారుతములె నాకు♦ మలయమారుతంబులగును
మన్నించీ మారాడక మోనాథా గొనిపొమ్మా ♦
నినుబాసీ పీటనుండ ♦
జాలను ఓ ప్రాణనాథ ♦
కృపాపూర్ణ దయాచరణ ♦ మొరాలించి బ్రోవుమా ♦
వేగ నేగెదము వనముకు ♦ వినుత సుగుణ సాంద్రా ♦
నాధ నీతొ గొనిపొమ్మా నాతిని వెనువెంట ♦

5. హార్యక్షంబులు నిండీన ♦ అడవి నుండ లేవంటిని ♦
అతివా నీ వెట్లుండెద ♦ వా వ్యాఘ్రంబుల నడుమ ♦
ఎలుగుల ♦ ఏలుంగులలో ♦
ఏణాక్షీ ఎట్లుండెదొ ♦
కుందరదనా గుందెదేల ♦ ఇందువదనా ఇటురమ్మా ♦
వచ్చెడిచో వేగజనుము ♦ వెలది వనములకు నాతో ♦
కాంత నాతొ రమ్మా ఆకాంతారంబునకు॥

## 7. కీ ర్త న.

కాంభోజి-రాగము రూపక తాళము.

"అత్త్వా రిఁటికి-అఁ పిఁ చెదము నిన్ను" అను పాట వరుస.

### స్వరము.

స రి గా - స రి గా గా గా - గ మ పా గ మ -
ని ఇ లా - మె ఎ ఘూ శ్యా మా - ని ఇ న్నె న ం -
ప మ గ రి గ సా -
మి న్మ తి ఇ నై ఇ య్యా -

ద స రీ రీ రి - రి ప మ గ రి సా -
న అ న్నూ బ్రో వు - మై ఇ ఇ ఇ య్యా ఆ -

గా పా దా - సా ద సా సా - ద స రి స ని ద -
ఏ రీ నీ - సా అ ఆ టి - ఇ ఇ రె ఎ డు ఉ -

ప ద ని ద పా -
జ గ ము ల లో -

మా మా మ గ - గ పా పా ద సా-ప ద ద స ద ప-
మొం దూ న అ - లె ఏ ర అ నీ-ని ఇ న్నె ఎ న ం-
మ గ రి గ సా -
మి న్మ తి న అ య్యా -

పాట.

పల్లవి:—

1. నీలమేఘశ్యామ ♦ నిన్నే నమ్మితినయ్యా ♦
నన్ను బ్రోవుమయ్యా ♦

అను:పల్లవి:—

ఏరీ నీసాటి ♦ ఈ, రేడు జగములలో
ఏరూనూ లేరనీ ♦ యెంతో, వేడితినయ్యా |నీల|

చరణము:—

2. దీనులగాచేటి ♦ దిక్కు నీవేయని ♦
మక్కువతో వేడితి ♦
దీనజనావనా ♦ దివ్య తేజోమయ
నన్నుబ్రోవుమయ్య ♦ నామొరాది వినుమి |నీల|

3. చెన్నుమీరంగ, నీ ♦ చరణములే నమ్మితిని ♦
పాలించ రాగదే ♦
పన్నగశేయున, ఓ ♦ పాప సంహార దేవ ♦
మన్నింప రావేమి ♦ మగువ రుక్మిణి గూడి |నీల|

4. వేణుగాన ప్రియ ♦ వేదవేద వేద్య ♦
విశ్వ విశ్వాత్మకా ♦
శ్రీ లక్ష్మీలోలా ♦ ఈ ♦ లక్ష్మీ ♦ శారదలా ♦
రక్షించు వేగమె ♦ పక్షివాహన, దేవా |నీల|

## ౮. ముద్దు పాట. (మాతృప్రేమ)

“రామ-నిన్నే నమ్మిన-నాతరమా”-అను పాటవరుస.

### స్వరము.

పల్లవి:—

సా స రి - ప మ మ గ - గ రి రీ గ - రి స సా -

నీ న గు-మొ ఒ ము ఉ - ని టు జూ పు - త అ ల్లీ -

సా స - స రి - మ గ గ రి - రీ రీ గ-రి స సా -

చె ల్ల - ఇ టు - చు ఉ డు ఉ - నా చి ట్టి-త అ ల్లీ -

అనుపల్లవి:—

సా, స రి మా మ - మా మా మా - మ ప ద పా మ-

నీ, న గు మో ము - జూ డా ఎ - సం తో ఒ ష-

గ రి సా రి -

మే ఎ మం దు -

చరణము:—

రీ మ గ గ రి - రి గ సా స - రీ మ గ గ రి -

పు న్న అ మ అ - చం ద్రూ ని - బో లు ఉ ని ఇ -

రి గ సా స - రీ మ గ గ రి -

నె ఎ మో్మ ము - పొం దు ఉ గ అ -

రి రీ గ రి స సా -

ము ద్దె ట్టు కొం దూ-

సా రి, మ మ గ గ రి - రీ రీ గ - రి స సా -
నీ ము, ఖ మె ఎ న అ - కా న్ను ల - వి ం దూ -

పాట.

పల్లవి అనుపల్లవి:—

నీనగుమోము నిటుజూపు తల్లీ ♦
చల్ల ♦ ఇటు చూడు నా చిట్టితల్లీ ♦
నీనగుమోము జూడ నా ♦ సంతోషమేమందు ♦
ఇటు జూపు నీముద్దుమోము|

చరణములు.

1. పున్నమచంద్రుని ♦ బోలు నీనెమ్మోము ♦ పొందుగ ముద్దెట్టుకుందూ ♦
నీముఖమే నా కన్నులవిందు,
సర్వచింతలకెల్ల నదిమందు,
సంతసములకెల్ల పసందు,
సకలసౌఖ్యములెల్ల నేగందు.
నీనగుమోము జూడ నా ♦ సంతోష మేమందు ♦
ఇటుజూపు నీముద్దుమోము |నీనగు|

2. కలువరేకులబోలు కనులు జూచి తెచ్చాలు కడుపునిండునె కన్నతల్లీ ♦

నా మొలక నవ్వుల చిలకతల్లీ ♦
నా ఆట పాటల పాలవెల్లీ ♦
నా మురిపెంపు ముద్దులతల్లీ ♦
ఇటుజూడు నా చిట్టితల్లీ ♦
చల్ల: ♦ నినుజూడ జాబిల్లి♦ సిగ్గొందుచున్నాడె♦ఇటుజూపు
నీముద్దు మోము |నీనగు|

౩. ఇరులను మరిపించు కురులయందము జూడ కనులపండువె
చిట్టిబొమ్మ ♦
విండ్లబోలు నీ కనుబొమ్మలమ్మ ♦
బాలచంద్రుడె నీనుదురు సుమ్మ ♦
ఇంద్రనీలములె నీయుల్కులమ్మ ♦
పండు వెన్నెలలె ♦ నీనవ్వులమ్మ ♦
నాచిన్ని చల్లమ్మ ♦ నాభాగ్యరాశివమ్మ ♦ ఇటుజూపు
నీముద్దుమోము |నీనగు|

4. నిద్దంపు చెక్కిళ్లు అద్దంబులను మించు ముద్దొట్టుకొన
కందు నౌర ♦
అమృతంపు నిలయంబె నీనోరు ♦
తిలపుష్పమె నీముక్కుతీరు ♦
చిల్కపల్కులె నీపల్కు సౌరు ♦
మత్తిపండె నీగడ్డంపుతీరు ♦
చల్ల! శ్రీకారములబోలు తల్లీ నీచిరిచెవులు ♦ ఇటుజూపు
నీముద్దుమోము |నీనగు|

5. చెఱకు కోలలబోలు చేతులివ్వవమ్మ ♦ ఎత్తుక ముద్దాడుతాను ♦
పగడంపుతీవలె చిట్టివ్రేళ్లు ♦
మంచిముత్యాలె నీముద్దుగోళ్లు ♦
పద్మపత్రములె నాతల్లికాళ్లు ♦
తాబేళ్ళమించు నీమీాగాళ్లు ♦
చల్ల ♦ పదియారవన్నె బంగారమే వొళ్ళు ♦ఇటుజూపు నీముద్దుమోము |నీనగు|

6. నీయీడు వారిలో నినుబోలువారి నేనెందునుగాన లేనమ్మ♦
నీ సుందర మేమందునమ్మ ♦
లావణ్య లతికౌగదమ్మ ♦
నానోముల పంటౌగదమ్మ ♦
నాపెన్నిధానము నీవెసుమ్మ ♦
చల్ల♦నిన్నూజూడక నేను నిముసము మనజాల నిటుజూపు నీముద్దుమోము |నీనగు|

7. కలకండమునకన్న ♦ ఖర్జూరమునకన్న ♦ కడుతీపి నీముద్దు నాకు.
పనసతొనలకన్న తీపినాకు ♦
ద్రాక్షఫలముకన్న తీపినాకు ♦
ఇక్షురసముకన్న తీపినాకు ♦
జుంటుతేనెకన్న తీపినాకు ♦

తల్లి ♦ ఈమధురంబులకు మించు ♦ మధురంబు నీవమ్మ
ఇటుజూపు నీముద్దుమోము |నీనగు|

8. ఆయురారోగ్యంబు లవ్వారిగా సకలసౌభాగ్యములు
గల్గనీకు ♦

నిన్ను శాత్యాయనీ బ్రోచునమ్మ ♦
నీకు సర్వసౌఖ్యము లిచ్చునమ్మ ♦
నీవు దినదినము వర్ధిల్లుమమ్మ ♦
నాకు మోదంబు చేకూరునమ్మ ♦

తల్లి ♦ శార్వాణి కృపతోడ దయజూడగలదమ్మ ♦
ఇటుజూపు నీముద్దుమోము |నీనగు|

9. రాజారాజేశ్వరి ♦ రమణీ, మహాలక్ష్మి ♦ వాణి,పద్మజు
రాణి బ్రోచి ♦

నిన్ను వర్ధిల్లజేసేదరమ్మ ♦
ఇచ్చు, విద్యాబుద్ధులు, శారదాంబ ♦
కూర్చు శుభముల ♦ నలశ్యామలాంబ ♦
జేయు వీరమాతను కాళికాంబ ♦
మెరపించు నిన్ జగతీ జగదాంబ ♦

మాత ♦ లక్ష్మీకాంతా ♦ నీకు ♦ ఆశీస్సులా నిచ్చు ♦
ఇటుజూపు నీముద్దుమోము |నీనగు|

## 9. ఈ శ్వ ర ప్రా ర్థ న.

పై పాటవలెనే-వరస.

"రామ-నిన్నే వర్ణింప నాతరమా"-అను పాటవరుస.

పల్లవి:—

1. ఈశ ♦ నిన్నే నమ్మితి పార్వతీశ ♦
ఆహా ♦ పన్నగభూష ♦ శ్రీ, పార్వతి హృదయేశ ♦ నిన్నే
నమ్మితి పార్వతీశ ♦

చరణము:—

2. కైలాసగిరివాస కాశీ శ్రీవిశ్వేశ♦నీకే వందనమంటి,నీశా♦
నరగున నన్ను బ్రోవుమీశ ♦
ప్రమదాది గణములతోడ ♦
పరమేశ్వరితో గూడి వేగ ♦
ఆహా ♦ కాశీవిశ్వనాథ కరుణింపు మోదేవ♦నిన్నే నమ్మితి
పార్వతీశా |ఈశ|

3. సాంద్రమదనము చేయు, సర్వేశ్వరా నీవు♦కాలకూటంబు
కంఠంబునందు ♦
ధరియించి, సురల బ్రోచినావు ♦
పరమాత్మవై వెలుగుచున్నావు ♦
పరమపావన, ఈశా, జగదీశా ♦

నీపాలబడితినయ్యా ♦ పాలింపు మోదేవ ♦ నిన్నే నమ్మితి
పార్వతీశ |ఈశ|

4. ఘోరపాపములచె ♦ కూలబడితి నాదు ♦ పాపమ్ము
లెడజిమ్ము మీశ ♦

అంధకారమ్మున జిక్కితీశ ♦
దరిజేర దారి జూపు మీశ ♦
కరుణింపుమా ♦ యుమామహేశా ♦

ఓ ♦ అర్ధనారీశ్వర ♦ అఖిల లోకాధార ♦ నిన్నేనమ్మితి
పార్వతీశ |ఈశ|

౫. పాపసంహారదేవ ♦ భక్తుల హృదయేశ ♦ పాలింపు మో
పరమేశ ♦

నీ పద పద్మములే నమ్మితీశ ♦
సతతంబు నిన్నె గొల్తుమీశ ♦
దీనజనుల రక్షణమీవె ఈశా ♦

ఈ లక్ష్మీశారదలను ♦ రక్షింపుమోదేవ♦ నిన్నేనమ్మితి
పార్వతీశ |ఈశ||

# 10. శ్రీ ర ఘు రా మ కీ ర్త న.

"పావనరామనామ సుధారస పానము జేసెదన్నటికో"-

అను పాటవరుస.

1. శ్రీరఘురాముని సేవలుచేసి ♦ చింతలు బాయుడి
నరులారా ♦
పరమపావనుని, భక్తితో గొలిచి ♦ పావనమొందుడి
జనులారా ||శ్రీ||

2. అనిత్యమగు ఈ సంసారంబున♦ఆశలు జెందీ యుండకుడీ
అనయము ఆ నారాయణునీ ♦ గను డానందముతో
నరులారా ||శ్రీ||

౩. పరమపురుషునీ ♦ భవ్యచరితునీ ♦ పలుమారులు
తలపోయండీ ♦
పలుమారులు చి ♦ త్తంబున దలచుచు ♦ పాదసేవలు
చేయండీ ||శ్రీ||

4. కరుణాకరునీ కమలనాభునీ ♦ కరయుగములచే
మ్రొక్కండీ ♦
కరుణించీ కౌశల్యానందనుడు ♦ కైవల్యము దయ
చేయుజుడీ ||శ్రీ||

5. రమాకాంతుని ♦ రాజీవనేత్రుని ♦ రఘురాముని
పూజించండీ ♦
లక్ష్మీనాధుడే మనలకు ప్రాపని ♦ లక్ష్మీశారదల
మనవిసుడీ ॥శ్రీ॥

## 11. ర ఘు రా మ స్త వ ం.

"రాదేగోవింద కృష్ణా"-అను పాటవరుస.

1. శ్రీరామచంద్ర భజే ♦ సీతాపతి రామభజే ♦
నారాయణ నమ్మియుంటి♦ నాలింపుము రామభజే ॥శ్రీ॥

2. రాతిని నతినిజేసి ♦ వంజిల్లా జేసినావు ♦
ఈ నాతిని బ్రోవగ నీ ♦ కేటి పంతాము రామ ॥శ్రీ॥

3. శరణన్న విభీషణుని ♦ చేరీ రక్షించినావు ♦
నీ, చరణములే నమ్మియుంటి ♦ జేరీరక్షించు రామ॥శ్రీ॥

4. ఇనకులతిలక, నా ♦ ఈప్సితముల దీర్చురామ –
కనకాంబరాధార ♦ కౌసల్యాపుత్ర రామ ♦ ॥శ్రీ॥

5. సాకేతపురీధామ ♦ సాధుజనా,వనా రామ ♦
నీకేలా యీపరాకు ♦ నీరేజానయన రామ ॥శ్రీ॥

6. లక్ష్మీశారదాది వినుత ♦ రక్షింపుమమ్మ శ్రీమహా
వీక్షించుచుంటిమా, కా ♦ టాక్షింపుమమ్మ శ్రీరామ ||శ్రీ

## 12. అంబపై మంగళహారతి.

బేహాగ్ - రాగము - "తగునా జాలిదూతోద?"..అనువరుస
17 వ పాటవలె.

1. అంబ నీకిదె హారతి.
జగదాంబ,నీకిదె,హా ♦ రతి గైకొనుమమ్మా ♦ అంబా
మంద్రయాన ఇదె ♦ మగువలందరు గూడి ♦
మంగళంబుల నీకు ♦ పొంగుచు నిచ్చెదరు ♦ అంబా
నీకిదె హారతి||

2. కనకపళ్లెరములతో ♦
కనకాంగీ నీ కిచ్చెదరు ♦ కర్పూరహారతులు ♦
కాంతలగాచునో ♦ కంబుకంఠీ నీవు ♦
కరుణించి బ్రోవుమా ♦ కాత్యాయనీ మమ్ము |అంబ|

3. సుమజాల, యీస్వర్ణా ♦
సుమముల గైకొని ♦ శుభముల నొసగుమ ♦
సమయమిదె యీా ♦ సుదతుల దీవించు ♦
సంతోషమున, నో ♦ జననీ జగదాంబా |అంబ|

4. పసుపు ♦ కుంకుమలచే ♦
నీ పసిపాపాల జేతుము ♦ పాలింపుమా తల్లి ♦
పశుపతి సతి నీ ♦ భక్తులైనా లక్ష్మీ ♦
శారదలిచ్చు ♦ హారతి నిదె గొనుమా |అంబా|

## 13. న లు గు పా ట.

"ఏమిటి కింకరావు-ఎందుల దాగినావు"-అను పాటవరుస.

1. నలుగిడ వేగరమ్మ ♦ నందయశోద బాల ♦
అలుకను మాని నీవు ♦ పలుకక వేగరమ్మా |నలుగిడ|
2. సంపెంగ నూనెతోడ ♦ సఖియలందారూ గూడి ♦
సొంపుగ సిరసంటెదరు ♦ సరసీరుహాక్షా వేగ |నలుగిడ|
3. పచ్చికస్తూరి యిదె ♦ పాపసంహారా నీకు ♦
హెచ్చుగ దెచ్చిరిదె ♦ నిచ్చుతో నలుగిడు వేగ |నలుగిడ|
4. మగువలందరు గూడి ♦ మంగళ మిచ్చేదారూ ♦
తగున జాలాము శేయ ♦ మగువతో గూడీరమ్మా |నలుగిడ|
5. రక్షింపరారా నీవు ♦ రాక్షససంహార వేగ ♦
లక్ష్మీశారదానూత ♦ లక్ష్మీమనోహార వేగ |నలుగిడ|

## 14. లాలి పాట.

"లాలి భూపాలబాలా". అను పాటవరస.

1. లాలి, శ్రీరామచంద్రా ♦ సుచరిత్ర ♦ లాలి,
కౌసల్యపుత్రా ♦
లాలి, జగదేకమిత్ర ♦ మునిస్తోత్రి ♦ లాలి,
రమణీయ గాత్రా ♦ |లాలి|

2. కాంతా,మ తల్లులంతా ♦ నీ చెంత నిలచి యూచెదరు
సుంతా ♦
పోరు చాలించి కొంత ♦ సేపు, పవళించుమా వచ్చు
శాంతా ♦ |లాలి|

3. నీ తండ్రి దశరధుండు ♦ నినుజూడ వచ్చును నేడాతడు♦
కులగురువు వశిష్ఠుడు♦ధనుర్బాణములను దెచ్చునతడు|లా|

4. కౌసల్యా గర్భమందు♦ఉదయించె, సూర్యవంశంబునందు
బంగారు డోలికందు♦చక్కగా పవళించి నిదురజెందు|లా|

5. గురువు వశిష్టమౌని ♦ నీకొరకు తన తపములెల్లమాని♦
బాలుడని కేలుబూని ♦ బోధించు సత్ చరిత్రములు
మౌని |లాలి|

6. దశరధుని యాగపంట♦సౌమిత్రితో గూడి యాడుయింట
పరసాన్నములను వంట♦జేసెదను కౌసల్యానోముపంట|లా|

## 15. శ్రీ రా మ స్త వ ము.

"రాధారమణ-మదనమోహన-బృందావనా-చిన్నికృష్ణా" అను పాటవరస.

1. రామచంద్ర ♦ రఘుకులేంద్ర ♦ రవికులాబ్ధిచంద్ర రామ ♦
సకలజనుల బ్రోచురామ ♦ సకలభువనరక్ష రామ|రామ|
2. శబరికి వైకుంఠమిచ్చి ♦ చేర్చి బ్రోచీన రామ ♦
సుగ్రీవుతో చెల్మిజేసి ♦ సుదతిని వెతకినా రామ|రామ|
3. పరమపురుష పాపరహిత ♦ పరమపావనా రామ ♦
పక్షిరాజునకును మోక్ష ♦ మిచ్చినట్టి శ్రీరామ |రామ|
4. వానరసైన్యంబుతోడ ♦ వారధిగట్టిన రామ ♦
దానవేంద్రు ధరణిగూల్చి ♦ ధరణిజ జేకొన్న, రామ |రా|
5. సీతమహాలక్ష్మిగూడి ♦ సింహాసన మెక్కి శ్రీ ♦
లక్ష్మి ♦ శారదాలను నీదు ♦ లక్ష్యమందుంచు రామ |రా|

## 16. ఒ ప్ప గి ం త ల. పా ట.

ఎదుకుల కాంభోజిరాగము-ఆదితాళము.

"ఇక క్షేమందునే చెలియ"-అను పాటవరస.

స్వరము.

పా ద స ద ద ప - ప మ మ గ - రి స రి గ సా -
మ బ అ అ ల అ - న అ ప్ప అ - గిం చి ఇ తీ -

సా స రి మా - మ గ గ పా ప - పా దా నా ని -
ఈ బ అ లా - సు ఉ శీ ఈ ల - సు గు ణా ల -
ద దా ప -
వ ఆ ల -

పా - స ద దా ప - మా గ - రీ గ సా -
మా - బ అ లా అ - నె టు - జూ చె దో -
పా దా స - రీ గా స - రీ మ గ గా రి -
లా వా ణ్యా - రా శీ ది - మా పు ఉ ణ్యా ఆ -
స స రి స స స -
ఫ ల మి ఇ ది ఇ -
రీ మ గ గ రి - సా రి స - స సా రి స -
కా రు ఉ ణ్య అ - మా య అ - స దా య అ -
స నినిధ ప - పా స ద దా ప -
ప్రా ఉ ద అ యు - మా బ అ లా అ -

పాట.

పల్లవి:—

1. మా బాల నప్పగించితి -

ఈ బాల ♦ సుశీల ♦ సుగుణాలవాల ♦ మా బాల ♦
నెటు జూచెదో ♦

చరణము:—

2. లావణ్యారాశీ ఇది ♦ మా పుణ్యఫలమిది ♦
కారుణ్యమయ ♦ సదయ హృదయ ♦
|మాబాల నప్పగించితి

3. విద్యావిశారద ♦ వినయగుణోపేత ♦
బుధజన విధేయ ♦ సద్గుణ సముదాయ ♦
|మాబాల నెటుజూచెదో|

4. మంజుల భాషిణి ♦ మానిత కల్యాణి ♦
గురుసేవాధురీణ ♦ సదాచార పారీణ ♦
|మాబాల నప్పగించితి|

5. సత్యమున కిలను ♦ చంద్రమతే సుమ్మ ♦
పతిభక్తి తత్పరత, కా ♦ సీతమ్మయే సుమ్మ
|మాబాల నెటుజూచెదో|

6. విమలమనోకలిత ♦ శుభకలిత ఇది యబల ♦
సరస సద్వివేక ♦ సంపన్నుడవౌ నీవు
|మాబాల నెటుజూచెదో|

7. క్షమకాధరిత్రి ఇది ♦ శుభగాత్రి సావిత్రి ♦
ఈ కనకాంగి నీదు ♦ అర్ధాంగియే సుమ్మా
|మాబాల నెటుజూచెదో|

౯. సావిత్రీ కృపవలన ♦ సౌభాగ్యవతి యగుచు ♦
నిత్యకల్యాణియై♦ నిరతంబు వర్ధిల్లు ।నీబాల నప్పగించితి।
౧౦. లక్ష్మి శారద హైమ ♦ వతులా యాశీస్సుల ♦
సతతంబు శ్రీయుతయు ♦ సత్యాలంకృతయూ,నా
।బాలనప్పగించితి।

## 17. ఒ ప్ప గిం త ల పా ట కు జ వా బు పా ట.

బేహాగ్-రాగము.

తగుశా జాలిదూలగ-శా తండ్రి కన్యాదాన మిచ్చి తరింప.

స్వరము.

దా పా ప మ గ రి - గా రి సా - సా పా మ సా సా -
స నీ ద ప పా మ- ప ద పా మ - ప మ పా ప మ-
పా ప ప నీ సా స - రీ రి రి గ రి - స నీ సా సా -
రీ రీ గ రి స నీ సా సా - ద ప పా మ - పా పా మ -

పాట.

పల్లవి:—

1. ఏలా మీకనుమానము ♦
ఈబాల్యా సుశీలా ననురాగాన జేకొందు ♦ మేలా
మీకనుమానము ♦

అన: పల్లవి:—

ఇంత యెంతయేల ♦ ఈ కాంత, శమంతక, మతిప్రేమ
జేకొందు ♦
మోదంబునిదెగందు |మేలా మీకనుమానము|

చరణము:—

౨. విదుషీ శిరోమణియై ♦
ఈమె విద్యావిభూతి, మానిలయాన నెలకొల్పు ♦
కుసుమకోమలియైన ♦ ఈ యింతి మేల్బంతి ♦ కులముద్ధరించి
మా గృహదీపమై వెల్గు |ఏలామీ|

౩. చంద్రమతినీ బోలు ♦
ఈ చంద్రముఖి, మాదు చెంత జేరి యుండి ♦
అత్తింటికి సౌఖ్యమొందజేయు ♦ గుణమణి యీనీలవేణి ♦
మా వంశమణి యగును |ఏలామీ|

౪. కారుణ్య ఖనియని ♦
అతికారుణ్యముతో ♦ కనకాంగిని చేకొందు ♦
మల్లారుగా నీయనురాగ వల్లరి ♦ మాకోర్కె క్రొవిరుల ♦
పల్లవించును మండి |ఏల మీకన మానము|

౫. మృదుమంజు భాషలతో ♦
ఈ మధురవాణి పల్కు ♦ మధురసములు జిల్కు ♦
వీనులవిందు ♦ సందేహ మేదుకు ♦ మీపట్టి మానట్టింట ♦
గృహలక్ష్మియై యికముందు |ఏలామీ|

6. మాదు గృహమూసందున ♦
ఈమె శుశ్రూషలచే ♦ విశ్రాంతి నొందగ గలము ♦
ఆశ్రితుల క్షేమ♦కల్పద్రుమమై యుండి♦ అన్నప్రదాతయై
యతిథుల పూజించు |ఏలా మీ౦కనుమానము|

7. క్షమకా ధరిత్రి యైన ♦
ఈ కమలనేత్రియిలను ♦ భూపుత్రియై వరలు ♦
దురితలతికలవిత్రయై ♦ ఈ నెలత సౌభాగ్య సంపదల,కా
సర్వైశ్వర్యలీలలు . |ఏలామీ|

8. ఇంతి, సుగుణాలా దాంతీ ♦
ఈ యింతీ, మా కరమూల ♦ విరిమల్లె పూబంతి ♦
హైమావతీ సతులా ♦ లక్ష్మి శారదలూ బ్రోవ ♦
నీ యింతీ మా యింటా ♦ ఇందిరై విలసిల్లు |ఏలామీ|

---

## 18. శ్రీ కృ ష్ణుఁ డు - మ న్న పా ట.

కాంభోజరాగము—ఆదితాళము.

"మన్నాతిఁగా వేఁడా-రామెన్ఁన్-కన్నామణీయే"- అను అరవపాట వరస

స్వరము.

ప ద ద స ని - ని దా పా ప ద ప మా గా -

మ అ న్న ఉ ఉ _ తి నె ద వే ఏ ఎ ల నా -

ణ

ప ద స ని ప ద సా - రి స ని ద ప మ -
చి న్ని ఇ ఇ త న యా - ఇ ఇ ఇ ఇ ఇ ఇ -
ప ద స రి - గ మ గ రి - స గ రి స ని ద పా ద-
మ న్నా తి ఇ - నె ద వె ల - మ అ వె ను గో ఒ పా ల-
ద గ రి స ని ద - పా ద -
ప న్న గ శ యు న - పం చ -
గ ప ప ద సా - ప ద స రి - గ మ గ రి -
ద ర బె ట్టి దా - ప న్ని ట జ - ల క మా డి -
స గ రి స - ని ద పా ద -
పా లు త్రా గి - న అ తం డ్రి -
ద గ రి స ని ద పా ద - గ ప ప ద స ద స ని -
ప వ ళిం చు న అ తన యు-పా ట పా డె ద అ అ అ -
ద ద ద ద -ద ద ద ద-ప ద ద స-ని ద ప ప -
ప చ్చ క ర్పూ-ర మే సి న-ప అ యు స-మి డె ద ను-
ప ద ద ప - ప మ మ గ - గ ప ప ద ద సా -
బ లు డ అ - ని ఇ కిం త - పం త మె ల ర ఆ -

పాట.

పల్లవి:—

మన్నా ♦ తినేదవేల, నా,చిన్ని ♦ తనయా ♦ ఈ

|మన్నాతి నెద|

1. అనుపల్లవి:—

మన్ను తినెదావేల ♦ నా, వేణుగోపాల ♦
పన్నగశయన ♦ పంచదార బెట్టెదా ♦
పన్నీట జలకమాడి ♦ పాలు త్రాగి నాతండ్రి ♦
పవ్వళించు, నాతనయ ♦ పాటపాడెదా |మన్నూ|

2. పచ్చకర్పూరమేసిన ♦ పాయసమిడెదను ♦
బాలుడా, నీకింత ♦ పంతమేలరా ♦
చక్రిపొంగలీ నీవు ♦ చెన్నమీర భుజియించి ♦
చిన్నిజాబిల్లిజూచి ♦ ఆడగదరా |మన్నూ|

౩. లడ్డూజిలేబీ నీకు ♦ రమ్యముగ బెట్టెదను ♦
రాజీవనేత్రా ♦ రాతనయా ♦
నందతనయా నీకు ♦ నవనీత మిడెదను ♦
పడతులతో పంత ♦ మేల తనయా |మన్నూ|

4. మన్ను తింటివని నన్ను ♦ మరిమరి పల్కేవమ్మ ♦
అమ్మ, నా నోటిలో ♦ మన్ను లేదమ్మా ♦
నమ్మకుంటె నానోరు ♦ మన్ననతో జూడవమ్మ ♦
కొట్టబోకమ్మ, మాయమ్మ గోపమా| మన్నూ|

౫. మన్ను తింటివని నే ♦ మద్దిరోలు గట్టగాను ♦
ముద్దుబాల మద్దులను ♦ ముదముతో గూల్చి ♦
ముజ్జగముల్ నీనోట ♦ మురిపెముతో నాకుజూపి ♦
ముక్తి మార్గమిచ్చినావు ♦ భక్తవత్సలా |మన్నూ|

## 19. గౌరీ - మంగళహారతి.

“సావిత్రి వగచుట నాదయించిన జీవనవతికి”-అను వరుస.

పాట.

1. కర్పురహారతి, ఇదె, గైకొనుమా ♦ గౌరీ, నామనవి
వినుమా ♦
అంబుజాక్షి నా హారతి గైకొని ♦ ఆదరించవో
అలివేణీ |కర్పుర|

2. నీలవేణి నా నిలయము నుండుమ ♦ నీ కిదె హారతి
గైకొనుమా ♦
నీరజాక్షి నా హారతి గైకొని ♦ నను గృపజూడుమ
కల్యాణి |కర్పుర|

3. సారసపాణీ సకలకల్యాణీ ♦ సరగున నన్ గృపజూడు
దయన్
సాధుజనావని సర్వేశుని సతి ♦ సంతతంబు నన్నేలు
దయన్ |కర్పుర|

4. చెలియా నాయీహారతి గైకొని♦ చెలియను బ్రోవుము
శార్వాణీ ♦
శాంతచిత్త సర్వాంతర్యామీ ♦ చెంతనుండుమా
ఓచెలియా |కర్పుర|

5. సదయ హృదయ నా హారతి గైకొని ♦ సంతోషంబున
   గావుము నన్ ♦
   సర్వపు బ్రోచే సత్స్వరూపిణి ♦ శ్రీలక్ష్మి, శారదలు,
   నీ చెలియల్ |కర్పూర|

## 20. ఈ శ్వ ర స్తో త్ర ం.

"శివశంకరా నను బ్రోవరా నీసేవ జేతును దేవా"-అను పాటవరస.

### స్వరం.

పల్లవి:—

రి మ రి మ, పా, స ని ద ని ధ, ప పా–ప ద, మ ప ద ప–
మ గ రి, స రి ప పా – మ రి –

అనుపల్లవి:—

ధ ని స రి, స ని ధ ని, ధ ప ప ద నీ –
ని స దా, ప పా మ – మ ప, మ ప దా –
రి రి, రి మ, రి మ, ప ప స ని, ధ ని ధ ప –
పా ప ధ, మ ప ప ప, మ గ రి స రి ప పా –

### పాట.

పల్లవి:—

1. ఈశ్వరా నేజేసినా నేర ♦ మేమొ దెల్పు మహేశా ♦

అనుపల్లవి:—

నిరతంబు నీదుసేవా ♦ మరువాక చేసు నాథా ♦
దురితంబులెల్లను ♦ దుంచగలవని ♦ నమ్మియుంటి
మహేశా |ఈశ్వరా|

చరణము.

2. పలుమారు నిను వేడినను ♦ పలుకావదేమొ కానీ ♦
ఈ జాలమేలన జేసెదో ♦ నీపాల బడితి మహేశా
|ఈశ్వరా|

3. ఆశాతో నేను నీకూ ♦ దాసీతి నైయుంటి ♦
కాపాడ సమయముగావు ♦ మదన్న కాంతాఫలదాయా
|పరమేశ్వరా|

4. సర్వేశ నీదునామం ♦ సంతోషమున నేనూ ♦
జపియించుచుంటిని ♦ హేసనాత్మ జూపు నీకృపవేగ
|ఈశ్వరా|

5. సర్వజ్ఞుడౌగద, నీవు ♦ కించిజ్ఞురాల నేనూ ♦
నాశ్రేయ మారసి ♦ బ్రోవ్రమద్యా ♦ శీలనాసగు
మహేశా |పరమేశ్వరా|

6. కాంతాల నెల్లగాచే ♦ కాత్యాయనీపతి వనచూ ♦
కాంతాలు, లక్ష్మీశారదలు ని ♦ న్నెంత్తో వేడుదురీశా,
|పరమేశ్వరా|

౫౧. రాజేశ్వరి కీర్తనము.

---

హిందుస్తాని—కాంభోజి—ఆదితాళ.

"జయజయా-శ్రీశే-జననీ-జగజ్జనవినుతే-సంతోష కలితే" అను వరుస.

స్వరము.

సా స రి ప ప -మా గ గ—రి రి రి సా రి సా—ని ద నీ—

రా జ రా జే శ్వ రీ— సు రే ఇ ఇ ఈ—ఇ ఇ ఈ—

రి ప ప మ మ గ రి రి స. స రి రి స ప మ గ —

రి జి త అ చ లం—ఖ హో రి, రే ఇ ఇ ఇ ఇ ఇ ఇ —

గా రి స ని సా —

పా శ్వ తి ఇ ఈ —

ప ప స — స రి ప ద స ద — గ మ మ, మ ప మ,

స ర ను — ప ని ని ఇ ఇ న — భ వ వి, ర రి ణి.

ప దా ప —

ఇ ఈ ఇ —

గ గ గ — గ మ గ మ నా మ — గా గ రి స. రీ —

భు వ న — పో షి కే ఇ ఈ ఇ — మో హి ని ఇ ఈ—

గీ రి స, రి స ని ద ని —

నీ త్యె ం ం ం — ం

స స, రి మ గ గీ రి — సా స, రి ప మ మా గ రీ —

ని నె, న — బ్ర హ్మ ముం టి— రా జ, గ అ అ వే శ్వ రీ —

పాట,

1. రాజారాజేశ్వరీ♦ రమణీ♦ రజితాచల విహారిణీ♦పార్వతీ♦
పరమపావనీ♦ భవవిదారిణీ♦ భువనపోషిణీ ♦ మోహినీ♦
నిత్యం...నినేనమ్మి యుంటి |రాజారాజేశ్వరీ|

2. నీపదములే నమ్మితీ♦జననీ♦సాక్షాన్ మోక్షసం♦ ధాయనీ♦
అన్నపూర్ణే ♦ సదాపూర్ణే ♦ చంద్రవదనే ♦ శాంకరీ ♦
అఖిలాం ♦ డ బ్రహ్మాండేశ్వరి |రాజా|

3. జితచంద్రవదనే♦లలితే♦మోక్షద్వారకవాటా ♦ పాలనీ♦
విమలచరితే ♦ విశ్వమయనీ ♦ విబుధపోషిణీ ♦ శూలినీ♦
పావనీ, విమలే ♦ కరుణించు |రాజా|

4. మణిమయాభూషణే ♦ బింబే ♦ కోటిసూర్యప్రకాశా ♦
మానినీ ♦
నీలవేణీ ♦ నిత్యహాసనీ ♦ సుందరరూపిణీ ♦ వందితే ♦
నిత్యాంబ, ప్రదాయకి |రాజా|

5. భువనైక భగవతీ ♦ అంబా ♦ సాధుసంస్తుత నిజచరణాంబా♦
శాంభవీ ♦
మంగళాంబా♦ శుభకరాంబా♦ సుందరాంబా♦ శుభకరీ♦
త్రైలోక్య ♦ సుందరి |రాజా|

6. అమ్మా!శ్రీపార్వతీ♦తల్లీ♦భువనైక పోషిణీ సీతా♦శైలసుతా♦
కాశీవాసినీ♦ పాపనాశనీ♦ చెంతజేరినా♦ చెలియలగు నీ♦
లక్ష్మీ ♦ శారదల గావు |రాజా రాజేశ్వరీ|

## 22. శ్రీ రామచంద్ర మంగళ హారతి.

"అంబ వాహ్లై నీకూ-దయరాదుగదే" అను పాటవరుస.

1. మంగళాహారతీ, మగునలందరూ గూడి ♦ మంగళహారతి ♦
మంధరధీరునకూ ♦ అందముగా నివ్వరే |మంగళ|

2. సుందరాకారునకూ ♦ సొంపుగనివ్వరే ♦
అంగనలంతాగూడీ ♦ హారతు లివ్వారమ్మా |మంగళ|

3. సీతాసమేతునకూ ♦ శ్రీరామచంద్రునకూ ♦
రావణా సంహారునకూ ♦ దయముతో నివ్వారే |మంగళ|

4. అహల్యాశాపము బాపిన ♦ ఆనందరూపునకు ♦
అతివలందరూ గూడి ♦ హారతు లివ్వారమ్మా |మంగళ|

5. తాటకిన్ వధియించిన ♦ దానవాంతకునకు ♦
పశరధాత్మజునకు ♦ ధవళాక్షులారా |మంగళ|

6. కాంతలాగాచే ♦ కమలపత్రాక్షునకు ♦
కౌసల్యా తనయూనకు ♦ కమలాక్షులారా |మంగళ|

## 23. శ్రీ కృష్ణ - మంగళ హారతి.

"మంగళం చిత్రానురాణిరో"-అను పాటవరుస.

1. మంగళము శ్రీకృష్ణునా కిపుడూ ♦ అంగనాలంతా ♦
మంగళంబని పాడగదరమా ♦ శ్రీకృష్ణునకు |మంగళం|

2. నీలమేఘశ్యాము నాకిపుడూ ♦ నీరాంజనంబు ♦
నీరజాక్షులంతా గూడుకొని♦నిండుగా నివ్వరే |మంగళం|

3. కుంతి సుతులను కృపనుజూచి నా ♦ కరుణాకరునకు ♦
కుందరదనలు పాడగదరమ్మా♦ కృష్ణునకిపుడూ |మంగళం|

4. గోపబాలకు లెల్ల మురలీడా ♦ గోవిందుడా ♦
గోవర్ధనాగిరి యెత్తె వినరమ్మా♦అంగనాలంతా |మంగ|

5. కాళీమర్దన జేసినట్టి ♦ కంజాక్షునాకూ ♦
కాంతలందరు పాడగదరమ్మా♦ అంగనాలంతా |మంగ|

## 24. పాండురంగ కీర్తన.

"శివశంకరా ననుబ్రోవరా నీసేవజేతును దేవా"-అను పాటవరస.

ఈశ్వరస్తోత్రము, వరుస-స్వరము చూడుడు.

పల్లవి:—

పాలించరా ఓ పాండురంగా ♦ పండరీపుర వాసా ♦

అనుపల్లవి:—

1. పుండారీపురమునందూ ♦ ఇటూకరాతిపయినీ ♦
భక్తూలకొరకూ ♦ అవతరించిన ♦ పాండురంగవు గావా
|పాలించ|

2. అంబరీషు పూజలానూ ♦ ఆ నూని భంగపరుప ♦
ఆ రాజు గాచిన ♦ రీతిగా ఈ,రామగాపుము రంగా
|పాలించ|

3. మీరాభాయిని గాచీ ♦ జానాభాయిని బ్రోచి ♦
చక్కూభాయి ♦ చానగాచిన ♦ చక్రపాణివి గావా
|పాలించ|

4. శ్రీరంగనాధనీవు ♦ శ్రీకాంత గూడి వేగా ♦
ఈకాంత బ్రోవగ♦ పంతమేలా♦ దంతివరదా♦ రంగా
|పాలించరా|

## 25. కీర్తన.

"కోరిభజింతును గోవిందుని మది నారమణున్" అను పాటవంన.

పల్లవి:—
చేరీ, స్మరింతున్ ♦ శ్రీకృష్ణు ♦ మది ♦
నావిష్ణున్ ♦ వైకుంఠున్ ♦ చేరీ ♦

అనుపల్లవి:—
1. క్షితితలనాధుని ♦ క్షీరాబ్ధిశయనుని ♦
శృంగారా రత్నాకరు ♦

నావిష్ణుని ♦ వైకుంఠునిన్ ♦
పరమానందముతో నే గొల్చెదన్ |చేరి|

2. జాతవేదుని ♦ పూతసంహారుని ♦
గీతబోధ శుశ్లోకున్ ♦
సుచరితున్ ♦ సుగుణమణిన్ ♦
పరమానందముతో నేగొల్చెదన్ |చేరి|

3. యాదవ వంశజుని ♦ మాధవునిన్ మది ♦
మన్ననతో భజియించెదన్ ♦
పరమాత్మున్ ♦ పరంధాముని ♦
పరమానందముతో నేగొల్చెదన్ |చేరి|

## 26. పార్వతి మేలుకొలుపు పాట.

భూపాళరాగము.

"శ్రీశాపాయనినిన్ను-వానిగభక్తులు-వర్ణింపుచున్నారు"-అను పాటవరస.

1. మేలుకో శైలజ ♦ మేలుకో సావిత్రి ♦ మేలుకో పార్వతి ♦
మేలుకో
మేలుకో తారక ♦ నామ, సారసభృంగి ♦ ప్రణతుల
నందంగ |మేలుకో|

2. ఫణిభూషు నాశ్లేష ♦ సుఖమున మైమరచి ♦
నిదురించు సావిత్రి ♦ మేలుకో ♦
బాలభానుడు లేచి ♦ నగుచుండె యిటుజూచి ♦
లేవమ్మ మా జనని |మేలుకో|

3. అరవిందపుటక్షుల ♦ మందార చందన♦మల్లెలు,వికసించె♦
మేలుకో ♦
సుమసౌరభము గొనుచు ♦ చరలాడు చుండెను ♦
అనిలనిలింపుడు |మేలుకో|

4. చంగట శయనించు ♦ మాయయ్య నీశ్వరు ♦
నల్లనలేపుచు ♦ మేలుకో ♦
అంగనలందరు, భక్తి ♦ గొలువగవచ్చి♦వేచియున్నారిదే
|మేలుకో|

5. మేల్కాంచి యొసగుమా ♦ సౌభాగ్య సంపదలు ♦
సావిత్రికిడినట్లు ♦ మేలుకో ♦
దాక్షాయణీ, చెలులు ♦ లక్ష్మీ,శారదలు నీ ♦
సేవింప వచ్చిరి |మేలుకో|

## 27. శ్రీ కృష్ణ స్తవం.

"శరణంభవకరుణామయి-కురుదీన దయాళు" అను తరంగము వరుస.

### స్వరము.

పా పా పా-ధ ని సా ని ద-ని ద-ప ప ద ప మా-
శ్రీ కృ ష్ణా-ని నె న ౦ ౦-మ్మి తి-శ ర ణ అ ఆ -
మ గ రి గ మా -
గ త ప అ లా -

రి రి రీ రి గ-మ ప ద ప మా గ రి-రి గ మా గ రి-
శ ర ణం టి ని-క రు ణిం ౦ పు ము -క రు ణా ల ఆ-
గ రి సా -
వ అ లా -

### పాట.

1. శ్రీకృష్ణా నినెనమ్మితి ♦ శరణాగతపాలా ♦
శరణంటిని ♦ కరుణింపుము ♦ కరుణాలావాలా ||శ్రీకృష్ణా||

2. వేణూగానాలోలా ♦ బాలాగోపాలా ♦
పరిపాలన ♦ జేయుమా ♦ పాంచాలీపాలా |శ్రీకృష్ణా|

3. కరిరాజును గాచీ యా ♦ మకరీ ద్రుంచీనా ♦
కరుణామయ ♦ కరుణించుమ ♦ కామితము లిచ్చి
|శ్రీకృష్ణా|

4. పదునాల్గూ భువనంబుల్ ♦ బొజ్జా నిల్పినా ♦
పరమాత్మా ♦ పాలింపుము♦ పంకాజానాభా ||శ్రీకృష్ణా|
5. దారిద్ర్యకూచేలుని ♦ దరిజేర్చినట్టీ ♦
పాండావేయుల గాచిన ♦ ప్రవిమల జెట్టీ ||శ్రీకృష్ణా|
6. రక్షింపుము రఘుముతో ♦ రాజీవనేతా ♦
నను రక్షింప ♦ నివేగద ♦ రమణీయగాత్రా |శ్రీకృష్ణా|
7. భక్తూల బ్రోచే, ఓ పరమ పవిత్రా ♦
లక్ష్మి ♦ శారద♦ లన్ గావుము♦ లక్ష్మీకళత్రా |శ్రీకృష్ణా|

## 28. శ్రీ రా మ మం గ ళ హా ర తి.

ఎదుకులకాంభోజిరాగము, ఆదితాళము.

"శరణేమందునె చెలియా" అను పాటవరుస.

పల్లవి:—

పాట.

1. మంగాళ హారతిదే ♦ ఓ శ్రీరామచంద్రా ♦
యో సీతాపతేరామ ♦ మంగాళాహారాతిదే.

అనుపల్లవి:—

అతివలందరు నీకు ♦ హారతులు దెచ్చిరి ♦
అందుకొని వేగమే ♦ ఆదరింపుమో రామ |మంగళ|

2. కైకవరములాచే ♦ కానలకేగిన రామ ♦
కాంతాతోగూడీ ♦ క్కారడవి దిరిగినరామ |మంగళ|

3. సీతానూ బాసి ♦ యూవాలీ జెగనేసి ♦
లంకాలో జొచ్చి ♦ యూరావణుని ద్రుంచిన రామ
|మంగళ|

4. సంతోషమున సతితో ♦ సాకేతపురికేగి ♦
లక్ష్మీశారదలూ, నీ ♦ కిచ్చూ, హారతి గొనుమూ
|మంగళ|

## 29. శ్రీకృష్ణసంకీర్తనము.

"ఏకీ గతి నాకు" అను పాట వరుస.

1. నీవేగతీ ♦ నాకూ ♦ కృష్ణా ♦ కృష్ణా కృష్ణా శ్రీకృష్ణా♦
దీనపోషణ ♦ దిక్కని వేడితీ ♦ కృష్ణా |నీవేగతి

2. అన్నామాధవా ♦ పన్నగశయనా ♦
నిన్నె నమ్మితి ♦ నన్ ♦ గృపజూడవా♦ కృష్ణా |నీవేగతి|

3. వరముల నిమ్మా ♦ ఓ దయా నాందా ♦
పరమదయానిధే ♦ పలుకవదేలా♦ కృష్ణా |నీవేగతి|

## 30. హ రి నా మ స ం కీ ర్త న.

"హాయిగా సుఖాన్నది-హానీతా రామనామం" అను పాటవరస.

స్వరము.

రి రి మ గ గ రి–రి గ గ స సా–ద స సా స రి–
హ రి న అ మ అ–స్మ ర ణ అ మే–శ ర ణా మ ని–
రి గ సా రి –
న అ మ్మం డి –

రి మ మా మ–మ మ పా ద –ప ద పా మ గ రి,
హ రి నా మ–స్మ ర ణా మె–హా రి యిం చు న ఘ,
సా రి –
మూ ల –

పాట.

1. హరినామస్మరణామె ♦ శరణామని నమ్మండి ♦
హరినామస్మరణామె ♦ హరియించు నఘమూల |హరి|

2. బలువైన రోగముల్ ♦ బాపు నీనామము ♦
దండధరుని బంట్ల ♦ దరుమూ నీనామాము |హరి|

3. కామక్రోధాదూల ♦ ఖండించు నాయుధము ♦
విషయా సుఖములనెల్ల ♦ విడనాడుట కిదె |హరి|

4. దుష్టచింతలనెల్ల ♦ దునుమాడు నీనామం ♦
దూరాద్వార దుఃఖముల ♦ ద్రుంచూ నీనామము |హరి|

౫. బలువైన వైరాగ్య ♦ భక్తిజ్ఞానము లిచ్చి ♦
ముక్తిమార్గము జూప ♦ మూలాధారా మిదె |హరి|

6. లక్ష్మీమ ♦ శారద పల్కు ♦ లాలించి, హరిగొల్చి ♦
మోక్షప్రదాయమా ♦ మార్గామారయరయ్యా |హరి|

## 31. వి ష్ణు స్తో త్ర ము.

కేదారగౌళ-రాగము-ఆదితాళము.

"మంగాళాలయా"-అను తరంగము వరుస.

స్వరము.

సా రి - ప మ గ రి గ గ రి సా - ధ ని స రీ -
శే షా - శ అ అ య అ న అ ఆ - శ ఏ ణ నీ -
రి స ని ద ని ద పా -
వె ఎ ఎ ఎ డి ఇ తీ -
రీ స రి రి స ని ద-ని ద పా-రి మ ప ని ద ద ప మ గ-
భా స ర క అ అ అ_పొ బ లా_ప అ లి ం చ ర అ అ అ-
రి గ గ రి సా -
ర అ వ అ ఆ -

## పాట.

1. శేష,శ,యాన ♦ శరణనీ, వేడితీ ♦
పాపసం,హా,రక ♦ పాలింప,రా, వేల |శేష|

2. మకరకుండల, ధరా ♦ మణిమయ,కే,యూ,ర ♦
మంధార,ధీ,ర ♦ మహితగు,ణా,కర |శేష|

3. భక్త,ప,రి,పాల ♦ పండిత,జన, పాల ♦
క్షీరవారధి,లో,ల ♦ శ్రితజన, పరిపాల |శేష|

4. రమణీకళ,త్ర ♦ రాజీవనే,త్రా ♦
రాజేశ్వరీ, స్తోత్ర ♦ రమణీయగా,త్రా |శేష|

5. ముఖజిత,సో,మా ♦ మునినుత,స్తోమా ♦
మురహరి,నా,మా ♦ మురలీగాన,కా,మా |శేష|

6. శంఖుచక్రా,ధరా ♦ సాగరగం,భీరా ♦
అచ్యుత,జ,నార్దనా ♦ అరవిందలోచనా |శేష|

7. పక్షివాహ,న, యీ ♦ లక్ష్మి,శ్ర, శారదలు, నిన్
భక్తిగొల్చెదరయ్య ♦ రక్షింపరా,వయ్య |శేష|

## 32. శ్రీ రా మ స్త వ ము.

"కలయామికోదే"-అను తరంగము వరుస.

### స్వరము.

పా పా పా - ప మ గా - పా పా పా - పా మా గ -

పా పా పా - పా పా ద - ని దా ప - మా గా-గా గ -

### పాట.

1. కౌసల్యా తనయే ♦ శ్రీరామం, పాహి ♦
కారుణ్యశీలా ♦ కనకచేలా, పాహి ♦
2. ఇందీవరశ్యామ ♦ శ్రీరామం, పాహి ♦
కరుణాలవాల ♦ శ్రీరఘురామం, పాహి ♦
3. సురుచిరాలావణ్యా ♦ సురనుతామాం, పాహి ♦
సూరిజనావన ♦ సురవరేణ్యా, పాహి
4. సకలలోకాధార ♦ సద్గుణామాం, పాహి ♦
సంపాదాలిచ్చె ♦ సార్వభౌమా, పాహి ♦
5. భూరిగుణాసాంద్ర ♦ శ్రీరామం, పాహి ♦
బుద్ధిసాగరరామ ♦ భువనపోషక, పాహి ♦
6. పరమపురుష రామ ♦ పరమాత్మమాం, పాహి ♦
లక్ష్మీ ♦ శారదనుత ♦ లక్ష్మీనాధా ♦ పాహి॥

## 33. సీత పాట. (రావణునితో)

"తగునా సురవాదా-తగువరివగునీకు". అను పాటవరస.

పాట.

పల్లవి:—

తగునా దనుజేంద్రా! నీసోదరినగు నను! నిటుచేయా!
|తగునా|

చరణము:—

1. దురాత్మర్గపు పనులిటునీవు!చేయతగునె!నేపరమసాధ్విని!
రామచంద్రు డవతారమూర్తి!
నాపలుకుల నెల్లను వినుమా |తగునాదనుజేంద్రా|

2. నీలంకలో జన్మించితికాదా!అన్నవగుట నీ వెరుగుదుకాదా
ఘోరపాపముల్ పొందెదవేలా!
నాపతి నినుద్రుంచును సుమ్మా |తగునాదనుజేంద్రా|

## 34. అంబ-మంగళహారతి.

కల్యాణి-రాగము, ఆదితాళము.

"ఈశ్వర సంకల్పమెవ్వారెరుంగుదురు-" అను పాటవరస.

స్వరము.

ద సా స సా - స నీ ని ద దా - ప ద నీ స ని ద ప -
మా గా గ-గా పా ప-గ ప దా రి సా-స రి స ని-ద ప దా-

దా స రి-గా పా రి-స రి గా రి-స ని ద ప ద-ద రీ స సా-

ని ద పా ద సా - ద రి స ని ద ప దా - ద రీ స స -

స ని ద ప దా -

ద రీ స స-స ని ద ప దా-ప ద సా స-స స సా స-

స రి గా రి - రి స నీ ద - పా ద -

పాట.

1. హారతిగైకోను ♦ అంబుజాక్షీ నీకు♦ అతివలందిచ్చిరిగా♦
పూజలు శాయగా ♦ పూబోణులందరు ♦
పుష్పములాదెచ్చిరీ |హా|

2. సంతోషమున నీకు ♦ సఖియాలందరుగూడి ♦
చందనమలదెదరూ ♦
కాంతల గాచేటి ♦ కాంతావు నీవని ♦
కోరీ నేవేడీతినీ |హారతి|

3. జగమూలా నేలే ఓ ♦ జననీ జగదాంబా ♦
జయములగూర్చు తల్లీ ♦
నీ,చెలియాలూ లక్ష్మి ♦ శారదలాంతో గలసి ♦
చెంత జేరీ యుంఢుమా |హారతీ|

## ౩౫. మే లు కో లు పు.

భూపాళి రాగము.

"కేశవాయని నిన్ను"- అను పాటవరస.

1. పార్వతీ హృదయేశ ♦ భక్తులందరు వచ్చె ♦
పాలింపవేళాయె |మేలుకో|
మేలుకో పరమేశ♦ జగము లేలగవలె♦ జాహ్నవీపతినీవు
|మేలుకో|

2. జాహ్నవీయాశ్లేష ♦ సుఖమున మైమరచి ♦
నిద్రించు యీశ్వర ♦ మేలుకో ♦
లేచి వేగమె నీవు♦ లేపుమా జననిని♦ మరచినిద్రించేవు
|మేలుకో|

3. భక్తులందరు వచ్చి ♦ గంగాస్నానముజేసి ♦
వేచియున్నారయ్య ♦ మేలుకో ♦
మేల్కొ, నీదాసుల రక్షించవలె వేగ ♦ దీనజనావన♦
|మేలుకో|

4. ముత్యాలహారతులు ♦ ముగుదలందరు దెచ్చి ♦
ముదముతో నిచ్చెదరు ♦ మేలుకో
హారతూలందుకు ♦ ఆదరింపగనవలె ♦ ఆదిదేవా నిద్ర
|మేలుకో|

5. లక్ష్మీశారదలూనిన్ ♦ అనుక్షణమూ వేడెదరు ♦
రక్షించవలెనీవు♦ మేలుకో ♦
రక్షణమే నీకు, దీక్షగాదా ♦ శ్రీ ♦ యుమామహేశ్వర
|మేలుకో|

## 36. లా లి పా ట. (శ్రీహరి)

1. లాలిముత్కుల పవిత్రా ♦
శుభగోత్రి, లాలిలావణ్యగాత్రా ♦
లాలి సద్వంశపౌత్రా ♦
శుభకరా, శ్రీహరీ, యంశపుత్రా |లాలీ|

2. నీతండ్రి రాఘవుండు ♦
రమణీయు, శాంతభూషణయుతుండు
సర్వజన ప్రేమితుండు ♦
నిను జేయు, సకలసద్గుణవంతుగా |లాలీ|

3. వీర ♦ రాజ్య, లక్ష్మీపతుల్ ♦
మీతాత ♦ లత్యంత, ధీమంతులు ♦
పౌరాణికుల్ ♦ పండితుల్ ♦
వారి చరితలె నీకు సు ♦ జ్ఞాన వితతుల్ |లాలీ|

4. మహీశగుణ సంపన్నలూ
మహాలక్ష్మిమ్మ ♦ మంగళాంబా సఖియలు ♦
మీా బామ్మ లతినిపుణలు ♦
అరచేత, నినుబెంచి లాలింతురు |లాలి|

5. సుగుణాభి రామమూర్తి ♦
మజ్జనకు ♦ డాశ్రితావన ♦ సుకీర్తి ♦
సత్వమార్గానువర్తి ♦
దయజూచు నిన్ను ♦ విమలాను రక్తి |లాలి|

6. లక్ష్మమ్మకాంతామ తల్లి ♦
మాతల్లి ♦ భూదేవి ♦ పరమసాధ్వి ♦
నీవన్న సంతసిల్లి ♦
నిన్నాదరించుగా ♦ ప్రేమజల్లి |లాలి|

7. ఆయురారోగ్యములను
ఐశ్వర్య ♦ విభవోన్నతులను గలిగి ♦
వర్ధిల్లు ♦ కన్నతండ్రి ♦
శ్రీహరీ, మాదు వంశాబ్ధి చంద్రా |లాలి|

8. లక్ష్మమ్మ, శారదలు నీకు ♦
నిత్యంబు ♦ సాక్షాత్కరించి, నిన్నూ ♦
వర్ధిల్లజేసెదారగా ♦
నాతండ్రి ♦ పవళింపుమా ♦ శ్రీహరీ |లాలి|

## 37. రా మా య ణ ము.

యదుకుల కాంభోజిరాగము—ఆదితాళము.

"రామా దాసుడవా నీవు హనుమంతా"- అను అధ్యాత్మ రామాయణము కీర్తన వరుస.

పాట.

1. శ్రీరామ ♦ రామ ♦ ఓ,సుగుణాభిరామా ♦
శ్రితజన ♦ ఘనస్తోమా ♦
పాలింపరావయ్య♦ పరమదయా♦ మయా ♦
ప్రణతులోనర్చెద ♦పరివిమలాకారా ।శ్రీరామా।

2. భూమి దుర్జనులను ♦ భరియింపగా లేక ♦
కోరి, నిను బ్రార్థింప ♦ చేరి,యభయా మిచ్చి
శ్రీ దశరథునింటా ♦ శ్రీరాముడై పుట్టి ♦
గాధీసుతుని యాగము ♦ గాచిన శ్రీరామా ♦
రవికుల, లోలామా ♦
శివవిల్లువిరచి, యా ♦ సీతానూ గొనితెచ్చి ♦
బార్గవాదుల భంగపరచి ♦ సంతసము నయోధ్యకొచ్చి
బట్టాభిషేకము నంద దలప ♦
కైకవరముల ♦ కానకేగి, కాంతబాసిన ।శ్రీరామరామ।

3. తరువ్రామాటున నుండి ♦ తారాపతిసేసి ♦
ఘనముగ సేతుబం ♦ ధన మొప్ప జేసి ♦
లంకలో జొచ్చి యా ♦ రావణూ దెగసేసి ♦
రావణానుజునకు ♦ రాజ్యంబు నిచ్చి ♦ యా ♦
నారీతో, న,యోధ్య ♦ పురి కేతెంచిన ♦ శ్రీ ♦
రఘుకులసోమా ♦ రామా ♦
సురులు మెచ్చగ ♦ సురుచిరంబుగ ♦
కుసుమవర్షములెల్ల గురియగ.
పట్టాభిషేక మ,హోత్సవమూ ♦
నేత్రోత్సవ, మహోత్సవంబై ♦ వెలసీన ♦ రామా ♦
||శ్రీరామరామా||

## 38. లక్ష్మి - మంగళహారతి.

"రమణీ మంగళమనరే-కమలాలయకు"-అను పాటవరుస.

పాట.

పల్లవి:—

1. మంగళమని పాడరే♦శ్రీమహాలక్ష్మికి మంగళమనిపాడ♦రే

అనుపల్లవి:—

శిరులనొసగు, శ్రీలక్ష్మికీ ♦ సరసి, రుహాదళనేత్రికీ ♦
మొలకనవ్వుల, కలికి మిన్నకు ♦ కమలనేత్రుని,
హృదయ సదనకు ।మం॥

2. మృదు, మధురభాషిణీకీ ♦ సౌభాగ్య, సంపాద్యా,
సంపత్కారిణికీ ♦
శుభము లొసగు సుగాత్రికీ ♦ సర్వజన సూమిత్రకూ
భూతదయ సుగుణాపేతకు ♦ భూరి కరుణాసాంద్రకూ
।మం॥

3. ప్రవిమల శుభమందిరకూ ♦ ఇంతులంతా పూజించు,
సుందరేందిరకూ ♦
సరసిజాదళపాణికీ ♦ నిత్యశుభకల్యాణికీ ♦
నళినగర్భుని శ్రీరాణికి ♦ సాధుగుణ శ్రేణికీ ।మం॥

4. అళినీలానిభకుంతలకూ♦మధురాసా, మొల్కుపల్కుల,
శాకుంతలకు ♦
సర్వవనితా మిత్రకూ ♦ దురితలతికలవిత్రకూ ♦ ♦
లక్ష్మిశారదనుత పవిత్రికూ♦ క్షీరసాగరవరపుత్రికి♦ జయ
।మంగళం।

# 39. శ్రీ రామ స్తుతి.

"భవానీ, శివానీ-భక్తపోషణీ-ముక్తిదాయని-శక్తిరూపిణీ"
అను పాటవరుస.

## పాట.

పల్లవి:—

1. రఘువరా ♦ రఘువరా ♦ రాజశేఖరా ♦ జానకీవరా ♦
సద్గుణాకరా.

అనుపల్లవి:—

శ్రీరామ, నృపలలామ, పరంధామ ♦
నిన్నే నమ్మియుందు ♦ నిరతంబు నినుగాను ♦
నను గృపజూడుమా |రఘువరా రఘువరా|

2. దీనపోషణ ♦ పాపహరణ ♦ దయాభరణ ♦
దిక్కు నీవే యని ♦ మక్కువతో నిన్ను ♦ నమ్మి భజించితి
|రఘువరా రఘువరా|

3. లక్ష్మీశ్రశార ♦ దాదివినుత ♦ భక్తముదిత ♦
రక్షించుమో దేవ ♦ పక్షివాహన జగ ♦ ద్రక్షక వేడితి
|రఘువరా ♦ రఘువరా॥

## 40. శ్రీ కృ ష్ణ సం కీ ర్త న ము.

"శ్రీరామా గొను కర్పూరా హారతిదే-సీతాదేవికి ముత్యాలాహారతిదే"
అను పాటవరస.

పాట.

1. శ్రీకృష్ణా ♦ ననుగావా ♦ నీవెగావా ♦
హరికృష్ణా ♦ ననుగ్కావా ♦ వేగరావా |శ్రీకృష్ణా|
2. నిను బొగడా, నాతరమె ♦ శ్రీకృష్ణా ♦
మముగృప ♦ జూచి ♦ గావ,వా ♦ మాధవా |శ్రీకృష్ణా|
3. హరికృష్ణా ♦ యనుచు ♦ ఆద్రౌపతీవేడ ♦
వలువలిచ్చి ♦ బ్రోవలేదా ♦ మాధవా |శ్రీకృష్ణా|
4. అలకుచేలునీ ♦ అడుకులారగించీ ♦
అభయములిచ్చీ ♦ గావలేదా♦ ఓ,మాధవా |శ్రీకృష్ణా|
5. కోరినవరము లిచ్చి ♦ గోవింద నాకై ♦
కోమలాంగా ♦ గావ,రా,వా ♦ మాధవా |శ్రీకృష్ణా|
6. కరినిగాచినరీతి ♦ కమలాక్ష నీ ♦
లక్ష్మి♦ శారదలా♦గావా,రా,వా, మాధవా |శ్రీకృష్ణా|

# 41. అ ం బ మ ం గ ళ హా ర తి.

"అంబశాపై, నీదయా, రాదగదా". అను పాటవరస.

పాట.

1. మంగళమో ♦ నీకూ ♦ మహిషాసురా, మర్దనీ ♦
మగువరో ♦ నాయీ ♦ మంగళా, మందుకొనూ
|మంగళా|

2. పరమేశు, రాణీ ♦ భక్తవత్సలి ♦ నా ♦
పాపములెల్లా ద్రుంచు ♦ పాపవిమోచనీ |మంగళా|

3. సారసనేత్రీ ♦ సౌరభగాత్రీ ♦
నిత్యమూ ♦ నిను నే ♦ నెదసమ్మియుంటిని |మంగళా|

4. కోరికలెల్లా దీర్చే ♦ కోమలాంగీ నీకు ♦
కర్పూరహారతీ ♦ కరుణతో గైకొనూ |మంగళా|

5. కాంతలనెల్లా గాచే కాత్యాయనీవనీ ♦
లక్ష్మిశారదలూ నిను♦ లక్ష్యముతో ♦ వేడెదరూ
|మంగళా|

## 42. తలుపు దగ్గర పాట.

"బాలా- తలుపుతీయుసూ"- అను పైపాటవరస.

పాట.

పల్లవి:—

1. సత్యా ♦ తలుపూతీయుమా ♦ జాలా ♦ మేలా ♦
జేసేదవేల ♦ తలుపూతీయుమా ♦

చరణము:—

2. సారసనేత్రి♦చాలగబడలితే♦సఖియా తలుపూతీయుమా♦
సరగున నీవు ♦ సఖియా తలుపూతీయుమా.

3. రాధారమణీ♦ ఇల్లని యెంచితో♦ నాథా,రాధాగాదిదీ♦
నగులాటలేల ♦ భామా తలుపుతీయుమా.

4. రాధెగృహమూ♦ నేనెన్న డెరుగనే♦నారీ, నన్నిటులాడకే♦
మరియాదకే ♦ భామా తలుపూతీయుమా.

5. మానినీలోకశా♦నీ,మర్యాదలేలను♦మారాడకను భామా
మదనజనకా ♦ మారాడకను భామా.

6. నారదుడిచ్చిన♦పారుజాత మిదిగో♦నారీ,తలుపుతీయుమా
చేకొనుమో ♦ నారీ, తలుపుతీయుమా ♦

7. పరమపురుషానిన్♦బరుషములాడితి♦పాటింపకుమా నాథా
నన్నేలుమా ♦ కృష్ణా ♦ తలుపుతీసితి ♦

## 43. బంతుల పాట.

"తాళినేజేసిన పూజాఫలము"- అను పాటవరస.

1. బంతులనాడుమ ♦ బాలికామణీ ♦ సరగున నీపతి ♦
సరసను జేరి ♦

2. పన్నుగ పరచిన ♦ పాన్పుపై జేరీ ♦
ఇంతులతలలో, చామంతివి నీవీ ♦
బంతిని చేకొని ♦ బంతులనాడుమ |బంతులనాడుమ|

3. చామంతీపూల ♦ చెండ్లను చేకొని ♦
చెలియలందరు జూడ ♦ చెండ్లనాడుమవేగ ♦
పంతము శాయక ♦ కాంతుతో గూడుక ♦ |బంతుల||

## 44. శ్రీకృష్ణునకు మంగళహారతి.

"మనసుకు నచ్చిన-మంచిప్రియుడు లేని"- అను పాటవరస.

స్వరము.

ద సా స సా-సా స సా-స రీ స స-స ని ని ద-ద ప దా-
ద దా స రి - గ గా గ్గ రి - స రి గ మ పా -
మ గా రి స - సా సా - మ గ రి స ని ద -

పాట.

1. కర్పూర హారతీ ♦ కాంతలందరు దెచ్చి ♦
కమలాక్షునకిడరే ♦ (ఎఎఎఏ) ♦
కనక, పళ్లెర ♦ ములతో ♦ ఒఒఒఒ.

2. పురుషోత్తమునికీ ♦ పుష్పములనూ దెచ్చీ ♦
పూజలు చేయరే ♦ (ఎఎఎఏ) ♦
పూబోణు,లారా ♦ అఅఅఅ ♦

3. ఆదిమధ్యాంతారహితు ♦ జ్ఞానందరూపూడే ♦
అఖిల జగములకూ ♦
ఆధారు, డతడే ♦ ఎఎఎఎ

4. పన్నగశయనుడే ♦ పాపసంహారు డె ♦
బంధములనుబాపీ ♦ ఇఇఇ-ఈ
పాలించువాడే ♦ ఎఎఎఎ ♦

5. జనని జనకులాకూ ♦ చెరలు విడిపించి ♦
దుష్టకంసాసురునీ ♦ ఇ-ఈ ♦
దునుమాడినాడే ♦ ఎఎఎఎ ♦

6. శరణన్న కుబ్జా ♦ శాపమెల్లా ద్రోలి ♦
ముక్తినొసగినా ♦ అఅ ♦
మోక్షదాయకూడే ♦ ఎఎఎఎ ♦

7. కాంతలగాచె ♦ కరుణాళుడవని ♦
శారద,లక్ష్మి,స్త్రీ, కాంతలు వేడిరీ ♦
కరుణింప రా ♦ వా అలలల.

## 45. శ్రీ రా ము ని కి - హా ర తి.

"బాలా-తలు ఘృతియు మా-బా లా-యేలా-తా ళాగ జాల"- అను పాటవరస

స్వరము.

పా పా పా - ద ద పా మ గా - రి రి మా - రి రి మా.
రా మా సీ - కి దె హా ర తీ - ర మ ఆ - ర మ ణా
ద ద దా దా - దా ని ద -
ర వి కూ లా - సో మ అ -
ప ప ప ప - ప ని సా - ని ద ని స - ని ని దా -
స క లము - బ్రో ఒ చే - స ద యు డ - వ ని నా -
ప ప పా ప -
మ ది నీ నె -

దా పా మ గా - ద ద దా ద ని ద -
రా న మ్మి తీ - న ను బ్రో వు మ అ -

## పాట.

పల్లవి:—

1. రామా నీ ♦ కిదె హారతీ ♦ రమా ♦ రమణా ♦
రవికులసోమా |రామా నీకిదె హారతీ|

చరణము:—

2. సకలము బ్రోచే♦ సదయుడ, వని నే♦మదినీ♦ నెరనమ్మితీ♦
ననుబ్రోవుమా |రామా నీకిదె హారతీ|

3. పావనకామ నా ♦ పాపములెల్ల దోలి ♦
పాలింపుమా వేగమే ♦
సరగున నన్ ♦ బాలింపుమా వేగమే.

4. రఘునాథుడవై ♦ రావణుదున్ఁచిన ♦
రణభీకరా శ్రీరామా ♦
గుణధామా ♦ రామానీకిదే హారతీ ♦

5. కోదండరామ నే ♦ నీదండజేరితి♦ పుండరీకనయనా♦
బ్రోవుమా, మము ♦ భక్తితో నిదె యిచ్చితి ♦
|రామ నీకిదె హారతీ|

# 46. త లు పు ద గ్గ ర పా ట.

"సీతమ్మా నీభర్తాపేరు జెప్పవమ్మా"- అను పాటవరస.

పాట.

1. బాలీకామణీ నీ ♦ భర్తానామము దెల్పు ♦
ప్రేమాతో వినియెదము ♦
మే మెంతో ♦ ప్రేమతో వినియెదము .

2. నామ మారయునేల ♦ నారీమణులార ♦
గుణము లెన్నగవలెగా ♦
నానాథుడు ♦ సుగుణాభిరాముడేగా.

3. సుగుణాభిరాములు ♦ సుదతి, ఎందరో గలరు ♦
తేటపఱుట యెట్లు ♦
నీ నాథునిపేరు ♦ సురుచిరముగ దెల్పుమా.

4. గుణవరయో రూపములు ♦ కుదురు నెన్నగవలె ♦
నామ మెన్నగనేలనూ ♦
నానాథుడు ♦ సురుచిరాకారుడమ్మా.

5. రూపగుణసంపన్ను ♦ లెందరో గలరిందు ♦
ఎట్లు తెలియూనమ్మా ♦
నీపతిపేరు ♦ తెలియబల్కుము వేగమే.

6. నామము వినవేల • నీమముతో మీరు •
విద్యాగనవలెనూ •
నానాధుడు • విద్యాసాగరుడమ్మా.

7. విద్యాసాగరులు • వెలద్, ఎందరో గలరు •
విచరించుటది యెట్లు •
నీపతి పేరు • వివరముగ దెల్పుమా.

8. వివరముగ దెలిపెద • వెలదులార వినుడి •
సత్కుల శీలుడమ్మ •
నానాధుడు • సరసనద్వివేకుడమ్మ.

9. సత్కుల శీలురు • సఖరా, యెందరోగలరు •
నామమెరుక పడునా •
నీపతి పేరు • సాకల్యముగ దెల్పుమా.

10. గుణవయోరూప • ఘన సచ్ఛీలుడమ్మ •
విశదపడినదటె •
నానాధుడు లోకారాధ్యుడమ్మా.

11. గుణవయోరూప • సత్కులశీలములుగల •
ఘనులు ఘనముగ గలరు •
నీపతి పేరు • యెరుకపరుపరాదటె.

12. సకలలోకారాధ్య • సద్గుణ పవిత్రాపుడే •
సర్వమానిస్తుతుడే •
సల్లక్షణ • రామచంద్రుడు గదరే.

## 47. తత్వము.

[“జయబిరుగా హారతీ-జననీపార్వతి” -అను పాటవరుస.

పాట.

1. వందనా మానూమా ♦ వందనా మను మనసా ♦
పొందుగా శ్రీహరినీ♦ కిందందు సుఖమిచ్చూ |వందనా|

2. భవసాగరంబునకూ ♦ బ్రహ్మాండమగునోడా ♦
నోడయగు శ్రీహరీ ♦ జాడ గనుగొను వేగా |వందనా|

3. సంచితమేలానే ♦ జేసేదవే పాపా ♦
సంచయము వెనుదగిలీ ♦ ముంచు నిను మునుముందూ
|వందనా|

4. చంచలాక్షులగూడి ♦ సంచరించుటచే నీ ♦
చంచలామగు మనసూ♦ నుంచలేవా హరిపై |వందనా|

5. పంచేంద్రియములానూ ♦ అంకించి పట్టి యా ♦
అరిషడ్వర్గములా ♦ నుంకించిదోలుసుమా |వందనా|

6. నిత్యసంతుష్టివై ♦ సత్యసంధుండావై ♦
నిత్యమానందము నా ♦ ధ్యాత్మ జ్ఞానము నొందుమా
|వందనా|

7. వితరణముగా నీ ♦ వుపకృతుల్ సల్పుచునూ ♦
భూతదయపరుడావై ♦ బుద్ధి హరిపై నిల్పు |వందనా|

8. లక్ష్మిశారద వరదుం ♦ డగు లక్ష్మినాథూని ♦
మది సదాదలచూచూ♦ ముదమందవే ఘనా |వందనా|

## 48. భజన-తత్వకీర్తన.

"ఏదయ్య లక్ష్మణ సీతా-పర్ణశాలాలో లేదెందు చేతో"-అనుపాటవరుస పాట.

1. ఎంతాపోషించీ, పెం ♦ చీనా ♦
వల్లకాటీకే, యీపాడు ♦ దేహం ♦
నాదీ, నీదను భ్రామా ♦ జెందేద వే ♦ లానే ♦
యేదీ, నీతోరాదు ♦ వాదూలాడాకయ్య |ఎంతా|

2. దారా, పుత్రూలూ, రా ♦ రయ్యా ♦
ధన,ధాన్యాలూ, వెంటా రా ♦ వయ్యా ♦
భ్రమజెందేదా, వేల ♦ భ్రిమజెందెదా వేల ♦
మంచీ చెడ్డాలే, నీ♦వెంటా వచ్చ్యానయ్యా. |ఎంతా|

3. చీమూనెత్తురు, కూడి ♦ యున్నా ♦
వట్టి, మాంసాపు కండాలివి ♦ యున్నా ♦
యేలా, భ్రమజెందేద ♦ వేలా భ్రిమజెందేద ♦
మలమూత్రిముల, నిండి♦రోతాపుట్టు దేహం|ఎంతా|

4. తోలూబొమ్మలాట ♦ లన్నా ♦
వట్టి మాయా బొమ్మలాటా ♦ లన్నా ♦
మాటిమాటికి జూడ ♦ మాయమహాటెరుగావ ♦
బూటాకామైనట్టి ♦ ఓటిబుట్టా యిది |ఎంతా|

5. చుట్టాల్, పక్కాలన్న - మాటె -
డబ్బు, చుట్టాలె, వారు నీ - కయ్యా -
పుట్టీనదాదీగ - కష్టాలె నీకయ్యా -
వట్టీ భ్రమజెంద, కిది_ మట్టిదేహ-మయ్యా ।ఎంతా।

6. లక్ష్మీశారద పల్కులెంచీ -
యూహాదిగొల్వు మదిలోన - నుంచి -
అదె మంచితోవా నీ - కదియే మంచి - తోవ -
ఆనందమిచ్చూ- పరమానందమదె,యిచ్చు ।ఎంతా।

## 49. లా లి పా ట.

1. శ్రీరామచంద్ర,యో - సురభిగుణసాంద్రా -
లావణ్యశీల, యో - రఘు,రామచంద్రా -
లాలియనుచూ నిన్ను - జోలబాడెదనూ -
నిదురబోగదవయ్యా - నీలవర్ణుండ ।లాలీ।

2. బ్రహ్మాండమైనట్టి - భమిడీ గొలుసులతో -
నమరించి యున్నట్టి - ఆడోలికందూ -
పన్నుగాపరచినా - పట్టుపరుపులపై -
పవళించు నాతనయ - పాటపాడెదనూ ।లాలీ।

3. సురలు మెచ్చగ - సూర్యవంశంబునందూ -
సురుచిరంబుగ - నుద్భవించి నాతండ్రీ -
సరసీరుహానేత్ర - సఖులతో గూడి -
సంతసంబున వృద్ధి - నొందుమో తండ్రీ |లాలీ|

4. అరవిందలోచనా - నా చిన్నితనయా -
ఐశ్వర్యవిభవంబు - లతిశయిల్లగనూ -
సతతంబు శ్రీలక్ష్మి - శారదలు నీకూ -
సేవజేసెదరయ్యా - శ్రీరామచంద్రా |లాలీ|

## 50. శ్రీ కృ ష్ణ స్త వ ము.

"పాండవేయులార-నా ప్రాణసాధులార"-అను పాటవరస.

పాట.

1. కృష్ణ - నిన్ను గొల్చెదము - కృపనుజూపి బ్రోవుమా -
శ్రీ... కృష్ణ - గొల్చెదము-కృపనుజూపి-బ్రోవుమా-

2. ఇంతపంతమేలా - నీకు - దంతివరద, శ్రీధరా -
పరమపురుష - పాపరహిత - పామరులను బ్రోవవా -
మురళీధరలోలా - నీవె దిక్కని నమ్మితిని |శ్రీకృష్ణ|

3. కేశవమురారీ నీ-లక్ష్మిశారదలను గావు -
గోకులగోపాలా - నీవె దిక్కని మది నమ్మితిన్ |శ్రీకృష్ణ|

## 51. ఉమా - రమా - భారతులకు,
## హారతి.

కాంభోజిరాగము_ఆదితాళము.

వందనంబొనరింతు చేకొనుడీ-భువివందరికి శే"-అను పాటవరస.

స్వరము.

పల్లవి:—

సా...ధ పా...మ గా రి సా - గ సా......
హా...ర తీ...యు మా ర మా - స తీ ......

స ని ధ ప - మ గ మ గ ప ద - } హా -
హా అ ర ఆ అ తి గొ ను మి చె -

అనుపల్లవి:—

సా ... రి గా గ గ - గా ... గ గా మ గ _
హా ... ర తీ గొ ను - పా ... ర్వ తీ ర మ -

గ రీ గ సా ... రి ... సా ... రి గ రి రీ ......
అ ఆ స తీ ... స ... రా ... అ అ స్వ తీ.......

దా...గ రి స స స-స ని ధ ప మ గ ప ద-
సౌ...భ అ అ గ్య సా-హి ఇ ఇ త్య సు ఉ శ్రీ ఇ -

సా...ని ద ద పా ...ని ద ప మ గ ప ద- } భా-
దా...త ల గు మా...మ అ త ల ఆ ర అ-

## పాట.

పల్లవి:—

భారతీ, యుమా, రమా—సతీ-
హారాతి, గొనుడిదె_భా,రతీ, రమా, యుమా-సతీ.

అనుపల్లవి:—

1. హా,రతీ, గొను, పా-ర్వతీ, ర-మా,సతీ, స-రాస్వతీ -
సౌభాగ్య, సా - హిత్యసు, శ్రీ - దాతలగు, మా -
మాతలారా |భారతీ|

2. కరుణాణ, జూచీ-గావుడీ యూ-మా, రమా, శ్రీ-భారతీ_
సంపదాలా-రోగ్యసద్బు-ద్ధూల నొసగే-మాతలగుటే
|భారతీ|

3. జ్ఞాన దీ-పకులైన శ్రీ-రమ, వాణి శ్రీ, శా_ర్వా-ణిదే-
రత్నజ్యోతుల - హారతీగొని-జ్ఞానసంపా-ద్యుతల జేయుడి
|భారతీ|

4. కీర్తివంతలు - కాంతలూ - భువికాంతల-సత్సేవ్యలూ-
సంతతము శ్రీ-మంతయుత సౌ-భాగ్యవతులా- జేయుడీమము
|భారతీ|

5. వందనములా గైకొనీ యీ - యింతులా, దీ-వింపుడీ-
నీ, శరదశ్యా - మాంగి లక్ష్మి - భా,రతీ, సతీ -
మణులగావుమ |భారతీ|

## 52. మంగళహారతి.

"శ్రీరమణా జయహారతి గైకొను-మా రమణా"-అను పాటవరుస.

పాట.

పల్లవి:—

1. కర్పూరహారాతి గైకొను - రమారమణా - కర్పూర॥

అనుపల్లవి:—

కర్పూరహారాతి - కరుణాత్రో గైకొనుము -
కరిరాజవరదా శ్రీ - కమలలోచనా ॥కర్పూర॥

2. దీనరక్షక వాసుదేవ - దైత్యవినాశా హరి -
నారదార్చిత, దివ్య - నాగశయనా ॥కర్పూర॥

3. పరబ్రహ్మరూపా నీ - పాదములే నమ్మియుంటి -
సతతాము నీనామ - స్మరణ జేసెదా ॥కర్పూర॥

4. లక్ష్మిశారదాది వినుత - అచ్యుత జనార్దాన -
ఆదిదేవ, గోపాల - బాలకృష్ణా కర్పూర॥

## 53. తత్వము.

"ఎంతపాపజాతి నేనైతి-శ్రీరామరామా"-అను పాటవరుస.

పల్లవి:—

1. ఏమి మాయాజన్మమో జీవా - ఓ పాపు జీవా -
ఇదేమి మాయా - జన్మమయ్యెయ్యో.

అనుపల్లవి:—

ఏమి మాయాజన్మమే నీ - వెగిరిపోయేటప్పుడూ -
నీవెంట నెవ్వరు రారు నమ్మమ - వచ్చినా,
యాకాటివరకే |యేమి|

2. తల్లిదండ్రులూ, లన్నదమ్ములూ -
దారా,పుత్రులు బంధువర్గము యెందరున్నానూ -
రొమ్ముబాదుకు,నెత్తి మొత్తుకు -
నమ్మమా, నీవొద్దనుండీ -
కాటివరకూ సాగనంపీ - మరలి వచ్చేవారె సుమా |యేమి|

3. సిరులు సంపదలెల్ల జూచుకునీ - ఓ పాడుమనసా -
మురియుటా నీమూర్ఖమేనుమా -
కలిగినంతా యవనిలోన - దానధర్మము చేసుకున్నా -
ఆసిరియె నీ,వెంటవచ్చును-నమ్మమా, యోవెఱ్ఱిమనసా |యేమి|

4. అవనిలో నెన్నాళ్లు బ్రతికీనా - ఓపాడుజీవా -
యెప్పుడో, యేఘడియయందూనో -
చప్పుడూ గాకుండగానూ - గుప్పునా గాలిలో గలసి-
యెగిరిపోవును, ఇప్పుడే - హరిగొల్వు మనసా |యేమి|

౬. లక్ష్మీశారద,ను తుష్టైనట్టి – శ్రీహరిని గొల్వుము –
ఒప్పుగా కైవల్య మిచ్చుగదా –
రక్షకుడైన జగ – ద్రక్షకునీ గొల్చి మదిని –
రక్షిమీరా, ముక్తికై నీవు–భక్తితో గొల్వవె,మనసా॥
|యేమి॥

## 54. స ర స్వ తీ స్త వ ము.

నాటకురంజి–రాగము–మిశ్రగతి తాళము

పల్లవి:—

ద ద సా....రి రి రి రీ గీ గ రి స సా సా –
శ ర ణా....క రు ణ జూ షా మ అ అ ఆ ఆ –
గ రి గ రి స సా–స రి రి స ని దా దా సా ని దా–
స్వ అ అ అ ర్ణ గా–ర్భ ఉ ని ఇ రా ణీ వీ ణా పా ణీ–
ద ని సా ని ద ని పా –
వ అ ణీ నీ శు ఉ ఊ –

అనుపల్లవి:—

మ గ మా ని దా–ద ని సా ని సా–రి రి గ రి స నా–
శ ర ణా శ ర్వా–ణ ం టీ ని నూ–క అ రు ఉ ణిం చూ–
ని స ని ద ప పా –
మ అ అ అ ము ఊ –

"చూడిరే-హారతీగళా-చూరన-పీతాంబర"-అను ఆరవ పాటవరస.

పాట

పల్లవి:—

1. శరణూ ♦ కరుణ జూడూమా ♦

స్వర్ణగ♦ ర్భానీరాణి♦ వీణాపాణీ♦ వాణీనీకూ |శరణూ|

అనుపల్లవి:—

శరణూ శరణంటీ ♦ నిను కరూ♦ ణించూమా మమూ-

కమలాసనే ♦ తీ్రి సూగా ♦ తీ్రి సారా ♦ స్వతీ, ఇదే

|శరణూ|

2. మణీగణ ♦ భూషీణీ మం ♦ జూలా సూభాషిణీ ♦

అళినీలకుం ♦ తలవేణి యా ♦ శ్రితజనసం ♦ తోషీణిదే

|శరణూ|

3. సంగీతా, సా ♦ హిత్యావిద్యా, వీ ♦ శారదా ♦

లక్ష్మిశా♦ రదలన్ కరూ♦ణించూమ శ్రీ♦ భారాతిదే

|శరణూ|

---

## ౫౫. పార్వతీ-మంగళహారతి.

"ఆహా మాత శ్యామలా-హైమవాతీ"-అను పాటవరస.

పాట.

పల్లవి:—

1. గొనుమిదే, హారతీ, హైమవాతి ♦

శంకారా, ప్రియనాతీ ♦ జగదేశా, భగవతీ ♦

అనుపల్లవి:—

నిన్నె నమ్మియుంటి నన్ను ♦ కరుణజూడుమమాత్రా ♦
దుర్గా♦అపవర్గా♦ననుబ్రోవు, సత్యమార్గా |గొనుమిదే|

2. శ్రీ సదాశివునిరాణి ♦ ఓసత్యవాణి బ్రోవుమా♦
హే,సకల జగద్రక్షకీ♦దీనపోషకీ తల్లీ |గొనుమిదే|

3. జగదేకామాత, ఓ ♦ సత్కుల సంజాతా ♦
హిమవత్ సుజాతా ♦ కరుణించు నాదుమాతా ♦
శారదలక్ష్మికాంతలిచ్చు ♦ హారతిగొను పార్వతీ
|గొనుమిదే|

## 56. శ్రీ రా మ - మం గ ళ హా ర తి.

రామచంద్ర, బ్రోవ శేమిరా-అను పాటవరస.

పాట.

పల్లవి:—

1. హారతి ♦ చ్చెదా, నిదే, గొనూ ♦ శ్రీరామచంద్రా
|హారతి|

అనుపల్లవి:—

హారాతి గై కొను ♦ నారాదాదీనుత ♦ నీరాజనేత్రా ♦
నిగమాదిస్తోత్రా ♦ వారిజాక్ష, వీరశేఖరా ♦
వందితవరదా ♦ ఆనందా, చిదానంద |హారతి|

2. కౌసల్యాపుత్రా ♦ కమనీయగాత్రా ♦ కరిరాజమిత్రా ♦
దురితాలవిత్రా ♦ కరుణజూచి గాపాడుమా ♦
కనకాంబరాధార ♦ కందర్పసుందర |హారతి|

3. సౌమిత్రి భరత ♦శత్రుఘ్న ప్రముఖుల్ ♦ చామారములా,
వీచుచుండగా ♦ లక్ష్మీశారదాది, వీనుతా ♦
సీతామహాలక్ష్మి ♦ వామాంకమున నుండ |హారతి|

## 57. బువ్వంబంతి పాట.

"చూడ చూడాగా చోద్యమూ-చేడో"-అను పాటవరస.

పాట.

పల్లవి:—

1. సీతారామూలా బువ్వమూ ♦ రమణూలారా♦మానా♦
కెంత సంతానామాయెనే ♦

అనుపల్లవి:—

పచ్చనీతోరాణాల్ ♦ హెచ్చుగా గట్టినా♦ముత్యమూలా
పందిటిలో ♦ రత్నా, ధగితముగా |సీతారా|

2. దండిగా హాల్వాపురీ ♦ మెండైన పిండీవంటల్ ♦
లడ్డూజిలేబీ వడ్డనల్ ♦
చేడె లొడ్డించిరీ |సీతారా|

౩. ఒప్పైన అప్పాడముల్ ♦ ఒడియమూలావడల్ ♦
వింతవింతాలౌ కూరలూ ♦
వనితారో చూడూ |సీతారా|

4. సన్నబియ్యాపు పాయసం ♦ సరసాన్నమూ లొడ్డించే ♦
శారదాలక్ష్మి నుతుడౌ ♦
సీతాతోగూడి ♦ ఆరగించూమా బువ్వమూ |సీతారా|

## 58. త త్వ ము.

సమయమూ మంచీదిరా-సరగునా లేచీరారా-అను పాటవరుస.

పాట.

1. ముప్పు తప్పాదే జీవా ♦ తిప్పలున్నావే నీకూ ♦
తప్పకా హరినీమదీ♦ ఒప్పుగా భజియించుమా |ముప్పు|
2. మాయ సంసారంబునా ♦ మ్రగ్గియుండాకే జీవా ♦
ఎగ్గులెంచాబోకుమా ♦ యెవరికివారే సుమా |ముప్పు|
3. చుట్టమూలా నమ్మకే ♦ ద్రవ్యచుట్టాలేసుమా ♦
ద్రవ్యమూ లేకున్న నీ ♦దరికి జేరరు నమ్ముమా |ముప్పు|
4. దేహాబలమూ జూచీ నీ ♦ వేల భ్రమజెందేదవే ♦
బుద్బుదా మీ దేహామూ♦పుట్టుటూ గిట్టూటకే |ముప్పు|

5. ఇతరూలా నిందించకే ♦ వెతలజెందెదవూ నీవూ ♦
సతతమూ నూపశ్రుతుల్ ♦ సల్పగా మదినెంచుమా |ముప్పు

6. చంచలామగు నీసిరి ♦ శాశ్వతామని యెంచకూ ♦
సంచితా పాపాపుణ్య ♦ లవియె నీవెంటావచ్చూ |ముప్పు|

7. సతిపతూలనగా వట్టీ ♦ భ్రమలె నమ్మూమా మదీ ♦
వానకాలపు కాల్వలా ♦ వాటితీరానే జీవా |ముప్పు|

8. పతితనూజూలుండినా ♦ బంధువర్గము లుండినా ♦
గాలిగాలిలో జేరా ♦ కాటి యగ్నినిన్ గలిపేదరూ |ముప్పు|

9. లక్ష్మీశారద వరదుడా ♦ లక్ష్మీనాధుని గొల్వుమా ♦
రక్షకూడార్తాజనా ♦ మోక్షప్రదాయాకుడా |ముప్పు|

## 59. అత్తవారింటికి అంపు పాట.

"దశరాధరామా, ఆ సీతా బాధలు దెల్ప తరమా"-అను పాటవరస.

పాట.

పల్లవి:—

1. అమ్మా, మాయమ్మా ♦ అత్తవారింటే, కంపేదమమ్మా.

అనుపల్లవి:—

అతివినయముతో ♦ నీవచట వర్తించూచూ ♦
అత్తామామలయందూ ♦ అనురాగమూ జూపీ ♦

అనుదినంబున, అత్తమామల, భక్తితో పూజించుచుండీ ♦
తల్లిదండ్రుల వంశమునకూ ♦ వన్నె తెమ్మా కన్నతల్లీ
|అమ్మా|

2. పుట్టీన దాదీ ♦ పట్టీనిన్నూ విడచీ నేనరుగా ♦
ఎట్టివారికినైనా ♦ పట్టీనంపుటాగలదూ ♦
అక్కటా నీదు వియోగం ♦ బెట్లు భరియింపగా నోపుదూ♦
గట్టిగా ప్రాణములు నీపై♦బెట్టి పంపుచు నుంటినబలా
|అమ్మా|

3. అన్నాము కలిపీ ♦ అమ్మతినుమనినా♦ తినకేర వమ్మా♦
అంచరయూనా, నీ ♦ అత్తాకుబిడ్డలనూ ♦
బావలా, మరదూల మన్నన ♦ బాగుగా సల్పాచునీవు♦
వారి బిడ్డల నీతనూజుల ♦ వలెను భావింపుమా తల్లీ
|అమ్మా|

4. ఇరుగూపొరుగిండ్లా ♦ కరుగగాబోకే, వరుడైననీదూ♦
అత్తామామలు పెద్దా ♦ లా జ్ఞాలేకుండాగా ♦
తుంటరీవారుండి ని ♦ న్నిలుగెంటజూచెదరమ్మ నాదూ
పల్కులాలించీ ♦ యత్తిలుపరువు నిల్పుమ కన్నతల్లీ
|అమ్మా|

5. పతినీపై కోపా♦పడు సమయమూనా, అతి శాంతవతివై♦
పల్కూలా తేనీయా ♦ లొల్కామాట్లాడుమా ♦

భోగినైనా, త్యాగినైనా♦ విరాగినైనను, జోగినైనా♦
భారతీరమణూలకెల్లాం ♦ పతియె గతియని నమ్మమదినీ
|అమ్మా|

6. వాడాచేడియాలా ♦ జెల్మిజేసుకునీ చరియించుమమ్మా♦
సిరు లశాశ్వతమూ♦ లాసీతాసావిత్రీవలెనూ
కీర్తి గాంచీ♦లక్ష్మిశారద పల్కు_ఆలించి మదినీ ♦
సంపదల్ సౌభాగ్య శ్రీలతో♦ సతతమూ వర్ధిల్లు మమ్మా
|అమ్మా|

## 60. కట్నముల పాట.

కృష్ణమ్మ-గోపాలు, బాలా-కృష్ణమ్మ-అను పాటవరుస.

పాట.

పల్లవి:—

1. కట్నా ♦ మూ ♦ లంద,బోకండమ్మా ♦
ఓ,యమ్మా, లారా♦వర♦కట్నా♦మూ♦గోరబోకండమ్మా♦

అనువల్లవి:—

కట్నములంటిన ♦ తనయుల విక్రియ ♦
మక్రిమంబని, మీ♦ మదినెంచూడీ |కట్నామూ|

2. సంసా♦రా♦సాగరము, నీదుటకూ ♦
గృహస్థా♦లా,కూ♦కష్టా,మూ, పారమైయున్నదిగా♦
కట్నములందుకు ♦ కష్టపరంపర ♦
తోడిగృహస్థుల ♦ నందజేయకుడీ |కట్నామూ|

3. ఇచ్చి ♦ పు,చ్చూ ♦ కొనుటాలెల్లా ♦
వాణిజ్యా, వ్యాపారా♦మై♦తనరు♦చుండుగదమ్మా♦
వ్యావహారికో ♦ ద్వాహము చేసిన ♦
పరమా♦ర్థా♦సిద్ధీ, లేదమ్మా |కట్నామూ|

4. కట్నామూ ♦ పుచ్చుకున్నా, ఋణమే ♦
మీ,కోమా♦రూడా♦కోడా,లీ, కమ్మైరై, పోయేగా ♦
అమ్ముడగుటచే ♦ వారికధీనుడు ♦
కొడుకు కోడలూ ♦ మీకెల్లగుదురు |కట్నామూ|

5. ధీమం–తూ–లైన వా,రెల్లపుడూ –
తమకన్నా–చిన్నా–స్థితిలో, నున్న, కన్యను దెచ్చుక ♦
తమకన్నా,సా–మంతుల కెప్పుడూ –
కన్యనిచ్చి, సూ–ఖింపజూచెదరు |కట్నామూ|

6. సామం – తూ–లైన వారికెపుడూ –
కన్యాకా–నిచ్చి–మీకన్నా–చిన్న, స్థితిలోనున్నా –
కన్యనుదెచ్చుట – కట్నము గోరకె –
అదియె ధర్మమని – మదినెంచూశీ |కట్నామూ|

7. కోడాలీ-శుభ - లక్షణామూలే -
కోరూటుచీతా - మదియే-సౌభాగ్యములా గూర్చా -
అంతియెగాని - అర్ధరూపమున -
నందిన కట్నము-లట్టి నిలచునా ||కట్నామూ||

8. సిరులూ-శా-శ్వతములాటమ్మా -
మీతనయూ-లా-విద్యా,సుగూ,ణాలె, స్థిరమౌనమ్మా -
ఖండించీ, క-ట్నము నందిన-యూ
సిరి, మీయుండ - నుండనొల్లదు ||కట్నామూ||

## 61. దశావతారములు.

“పట్టాభిషేకము వినవె శాంకరి”. అను అధ్యాత్మరామాయణపు కీర్తన వరుస.

ఆనందభైరవి రాగము.

పాట.

పల్లవి:—

1. పరమపురుష-పతితపావనా-నీ-చరణకమలములన్నె,
మదిని చేరినమ్మితీ -

అనుపల్లవి:—

నారదాది మహామునులకును—సమస్త సుజ్ఞానులకును -
నారాయణ నీవెగా—శరణామయ్యా—కరుణామయా—
పరమపురుష, పతితపావనా—విశ్వంభర—విశ్వరూప—
విశ్వపాలనా—

2. మత్స్యమై పయోనిధిజొచ్చి యా—మృత్యుసోమకాసురునూ—
త్రుంచినవైచితే—
దొరించి వేదములను బ్రహ్మకిచ్చిన ఓపరమపురుష—
హెచ్చుగ లోకములనూ—గాచిన, శ్రీమత్స్యావతార
|పరమపురుష పతితపావనా|

3. సురాసురులెల్ల, నబ్ధినీ—దరువగ మంధరములో,
మునింగియుండగా -
కూర్మాకృతి దాల్చితీవు—కూర్మమై గిరి మూపునెత్తి
సురవరులా, కమృతమిచ్చి—సంరక్షించిన—కూర్మావతారా
|పరమ|

4. ధరణి చాపకరణి జుట్టగా—ధరను జీవకోట్లెల్ల తల్లడిల్లగా—
ధరణీ సంరక్షణార్థమూ—హిరణ్యాక్షు గూల్చి—
శరణాగత త్రాణుడవై—కరుణించిన, శ్రీ—వరహావతారా
|పరమ|

5. భక్తుడా ప్రహ్లాద ప్రముఖుడూ—భక్తిమీర ముక్తికై
నినుగొల్చుచుండగా -
రక్షించరివల్లభుండు—నరకబాధ పెట్టుచుండ—

యుక్తిమీరదనుజుగూల్చి-భక్తుగాచిన శ్రీనృశింహావతార
|పరమ|

6. దానవేంద్రు బలినడంపగా- వటువువై మూడడుగులూ
దానమడిగితీ-
దానమడిగిన దానవేంద్రు-ధరణినణగద్రొక్కి- య-
య్యనిమిషుల, యభీష్టములను-దీర్చిన శ్రీ-వామనావతారా
|పరమ|

7. భీష్మప్రతిజ్ఞగొన్నయా-భీష్మాచార్యునకే నీవాచార్యుడవూ
ఆర్యునింట నుద్భవించి-యవనిపతుల ద్రుంచితీవు -
భాస్కరుడవై-ప్రభవించిన శ్రీభార్గవావతారా |పరమ|

8. రఘువంశభూషణుడవై-పితృవాక్యపరిపాలనాపరుండవై
పితృవాక్య పాలనార్థ-మవనిజ సౌమిత్రులతో-
నడవికేగి అసురులా-నసురుల-గొన్న శ్రీ-రామావతారా
|పరమ|

9. కంసాది, ఖలులదుంపనూ-యిద్ధరణి ధర్మస్థాపనా
తత్పరుండవై -
ధర్మసంస్థాపనార్థ-మవని నుద్భవించితీవు-
దుష్టశిక్షణ, శిష్టరక్షణ- బలరామయుత శ్రీ-కృష్ణావతారా
|పరమ|

10. ఆగర్భ శ్రీయుతుండవై-ఐశ్వర్యావిభవోన్నతుండ
వైననూ -
సర్వసంగత్యాగివై-ఇష్టసిద్ధార్థుడవై -

భూతదయా ప్రాముఖ్యత్వను-బోధించిన శ్రీబౌద్ధావతారా
|పరమ|

11. ధర్మంబూ లంటరించెగా-యధర్మమెల్ల వృద్ధినొంది
ప్రజ్వరిల్లెగా -
కాలక్రమానుసరణి-కలికాలా ఖలులమర్ధించి-
లోకసంరక్షణార్థ-మెపుడుద్భ-వింతో శ్రీ-కలికావతారా
|పరమ|

12. సృష్టిస్థితిలయాకారులౌ-బ్రహ్మవిష్ణు మహేశ్వరా,
త్రిమూర్త్యాత్మకా -
లక్ష్మి శారదాది దివ్య-వనిత లా,ధ్యాతుర్ములచే -
వందితుడా, విశ్వాకార-వందనములిదే, గైకొనుమొ దేవ
|పరమ|

## 62. కీర్తన.

"ఇక వేమఁదునే చెలియా" అను పాటవరస.

ఎదుకులకాంభోజి రాగము.

1. పల్లవి:—

రామా, నిన్నేనమ్మితీ ♦ శ్రీరామా, గుణధామా ♦
నన్నెటులా గాపాడేదో ♦

అనుపల్లవి:—

ముక్తికై, నేనితర ♦ భక్తి, నలుపగలేను ♦
భక్తావత్సలనీదు ♦ భజనా జేసెదగాని |రామా|

2. చన్నీట, మునుగాగ ♦ చలిజెందు, నామేను ♦
చలిబాధ కోర్చి వె ♦ న్నిచ్చి మునుగగలేను |రామా|
3. దానాధర్మముజేసి ♦ ధన్యాసౌదామన్న ♦
ఘనమూగా నావద్ద ♦ ధనమూలేదూ తండ్రి |రామా|
4. తీర్థాయాత్రలచే, కృ ♦ తార్థాసౌదామన్న ♦
బడలీ నీమంబూల ♦ నడుపాజాలగలేను |రామా|
5. అతిథూల పూజించు ♦ విధి నే,నెరుగాను ♦
ఉపవాసవ్రతమూల ♦ నసలే జేయగలేను |రామా|
6. కష్టామూలా కోర్చి ♦ నిష్టాజరుపగలేను ♦
లక్ష్మీశారదనూత ♦ స్మరియింతు నిన్నంతే
|రామా నిన్నే నమ్మితీ|

## 63. అత్తవారియింటికి పంపుపాట.

"మంగళం బంగపై-యంగనా గొంగజే" అను పాటవరుస.

పాట.

పల్లవి:—
1. అమ్మా నిన్నం పేదనమ్మా అత్తవారియింటికీ |అమ్మా|
అనుపల్లవి:—
నీరజాక్షి పతితోనుండు ♦ క్షీరనీర న్యాయముగా |తల్లీ|
2. అత్తామామలా♦నతిప్రీ,నాయూ♦భావమునపూజించుమమా♦
అతులిత సౌభాగ్యమున్న♦అతిథిపూజ మరువకే |అమ్మా|

3. సేవకాగణ,ముల యందు ♦ జనని భావమూనుమా ♦
సద్విద్యా నేర్చితమ్మా ♦ సత్యమే నీభూషణం |అమ్మా|

4. పతియె గతియగా♦ ఇంతి కబలా♦సతియె పతికితోడుగా♦
సంసార సాగరమున♦ నావనడుప సతియెగా |అమ్మా|

5. భూతదయనూ♦బూనుమమ్మా♦బుద్ధికుశలత నుందుమా♦
గృహకార్య కౌశలావై♦కుదురుగా చరించుమా |అమ్మా|

6. క్షమయుతా యా♦వసుమాతీవై♦వసుధకీర్తిగాంచుమా♦
సద్గ్రంధపఠనచేత ♦ కాలవిధిని ♦ గడుపుమా |అమ్మా|

7. పతికాలోచన♦మిడు నెడల♦అతి చతురవతివై యుండూ♦
చుట్టములాల♦సురభివై♦సాధువర్తివై యుండుమా |అమ్మా|

8. భోజ్యమిచ్చు నెడ♦మాతవై పతి♦ నారగింప జేయుమా♦
బావమరుదుల గౌరవించి♦భ్రాతృలుగా మది,నెంచుమా
|అమ్మా|

9. మందిరమునా♦నిందిరవై యుండి♦యిందిరావరుగొల్వుమా♦
సంతుష్టవతివై యుండీ ♦ నిత్యానందము నొందుమా
|అమ్మా|

10. సర్వదా శ్రీ ♦ మంతవై మము♦ సంతసింపజేయుమా ♦
లక్ష్మి శారదాంబవరదా ♦ శ్యామలాంబ బోధించుతా
|అమ్మా|

## 64. మ నో త త్వ ము.

సరహారి భజన-నోటునరా-నోటునగా, నోటునగా"- అను. పాటవరుస.

పాట.

పల్లవి:—

1. నీ మనసే, నీశత్రుీ, చుట్రమురా ♦
ఇమ్మహిలో ♦ నీశట్రి, చుట్ర మొక్కడరా |నీమనసే|
నమ్మకుమా యిమ్మహిచుట్టములా |నీమనసే|

2. నీతల్లీ నీకీడే, తోడగురా ♦
ఆడ,నీకూ, తోడ్పాటూ, కాబిడతరమటరా ♦
సత్యామే, నీతల్లీ, గనరా ♦
తల్లి, సత్యమె, నీకూ, తోడీడా, నగురా |నీమనసే|

3. తండ్రీ, నీకెంతావరకగురా ♦
నీ,ముప్పులా ♦ తప్పింపా, నీ ♦ యబ్బాతరమటరా ♦
జ్ఞానమే, తండ్రీ నీకగురా ♦
సు,జ్ఞానామే, తండ్రీయై ♦ ఇహాపరమిచ్చునురా |నీమనసే|

4. ఇల్లాలూ, సుఖమేబిచ్చునురా ♦
అదితెచ్చీన, మెచ్చు ♦ తేకున్న, చిచ్చగురా ♦
శాంతామే సత్యామగు సతిరా ♦
యీా శాంతామే సతియై ♦ మన, శ్శాంతీ నిచ్చునురా
|నీమనసే|

5. అన్నాదమ్ములనూ, నమ్మకురా ♦
ఆలీమగలవారే ♦ పన్నగమూ, లౌదురురా ♦
ధర్మమే తోడై ని ♦ దరుషూరా ♦
నీధర్మమే తోడై ని ♦ న్నెపుడూ విడదురా |నీమనసే|

6. హితమైన, స్నేహితు డెక్కడరా ♦
తనకూ, హితమౌనరకు ♦ మిత్రమూవల, శత్రువురా ♦
దయయే, నీమంచీ, మిత్రుమురా ♦
భూతాదయయే, నీకెల్లపుడూ, తోడై నీకగురా |నీమనసే|

7. పుత్రూలూ, సుఖమివ్వ, గలరా ♦
నీపుత్రూలే, పరితాప ; కారకులగుదురురా ♦
క్షమయే నీప్రియమా, పుత్రుడురా ♦
యాక్షమయే, నీసుతుడై నిన్ దరిజేర్చూ, వినరా
|నీమనసే|

8. ధనమె, పరులా, కనుపుబ్బారా ♦
లేకా, దుఃఖా ♦ మున్నదాని ♦ దాచా దుఃఖమురా ♦
సంతుష్టే నీధనమూ, గదరా ♦
సంతుష్టియే నీకు ♦ పరమూం సుఖమిడురా |నీమనసే|

9. బంధూమిత్రూలను నమ్మకురా ♦
శమదామాది, షడ్గుణములై, నీ ♦ కాప్తూలగుదురురా ♦
వాసీనే, నమ్మికయుంచుమురా ♦
లక్ష్మీశారదనుతుడౌ, శ్రీ ♦ హరి చుట్టామగురా |నీమనసే|

## 65. అంబమంగళహారతి.

మంగళాంబ సంగవైరి-అంగనా గొసంగదే-అను పాటవరుస.

పల్లవి:—

1. మంగళంబు లందుకొనుమా♦సంగీతలోల ప్రియా♦ ఇదే
|మంగ|

అనుపల్లవి:—

2. మంగళాంబ, సంగరహిత♦అంగనలందిచ్చేటీ |మంగ|

చరణము:—

3. సుందరాంగుల♦మందారామా♦ అందరికి నాధారమా ♦
ఇందుధర♦సుందారి యీదే♦అందుమ నాహారతీ ఇదే,
|మంగ|

4. సన్నుతాంగీ ♦ కన్నాతల్లీ ♦ నిన్నెగొల్చుచున్న యీ,
చిన్ని నెలతల నెల్లపుడు♦చెన్నుమీర బ్రోవుమా, ఇదే,
|మంగ|

5. నీరదశ్యామాంగి లక్ష్మి ♦ శారదలను బ్రోవుమా,
వారిజాక్షి♦వందనమిదే♦అందిశుభము గూర్పుమా, ఇదే
|మంగ|

శ్రీ లక్ష్మీశారదలు.

# అనుబంధము.

## విఘ్నేశ్వర ప్రార్థనము

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం। ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే। అగజానన పద్మార్కం గజానన మహర్నిశం, అనేకదంతం భక్తానా మేకదంత ముపాస్మహే॥

## శివదర్శనము చేయునపుడు పఠించునది.

శ్లో॥ వందే, శంభు ముమాపతిం, సురగురుం, వందేజగత్కారణం। వందే, పన్నగభూషణం, మృగధరం, వందే పశూనాంపతిం। వందే, సూర్యశశాంకవహ్నినయనం,। వందే ముకుందప్రియం। వందే భక్తజనాశ్రయంచ వరదం, వందే శివం శంకరం॥

## త్రిపురసుందరి దర్శనము చేయునపుడు పఠించునది

శ్లో॥ ఓంకార పంజర శుకీం, ఉపనిషదుద్యాన కేళి కలకంఠీం, ఆగమవిపినమయూరీం, మార్యామంతర్విభావయే గౌరీమ్.

## విష్ణుదర్శనము చేయునపుడు పఠించునది.

శ్లో॥ శాంతాకారం, భుజగశయనం, పద్మనాభం సురేశం, విశ్వాకారం, గగనసదృశం, మేఘవర్ణం, శుభాంగం, లక్ష్మీకాంతం కమలనయనం, యోగిహృద్ధ్యానగమ్యం, వందేవిష్ణుం భవభయహరం సర్వలోకైకనాథం॥

## —♦ మహాలక్ష్మీ స్తోత్రము. ♦—

శ్లో॥ వందే లక్ష్మీంపరశివ మయీం, శుద్ధజాంబూనదాభాం,
తేజోరూపాం, కనకవసనాం, స్వర్ణభూషోజ్వలాంగీం,
బీజాపూరం కనకకలశం, హేమపద్మందధానాం,
మాద్యాంశక్తిం సకలజననీం, విష్ణువామాంక సంస్థామ్॥

## —♦ సూర్యదర్శనము చేయునపుడు పఠించునది. ♦—

శ్లో॥ బ్రహ్మస్వరూపముదయే, మధ్యాహ్నేతుమహేశ్వరం,
సాయంధ్యాయేత్సదా విష్ణుం, త్రిమూర్తిశ్చదివాకరః॥

## —♦ సంధ్యాదీప దర్శనము చేయునపుడు పఠించునది. ♦—

శ్లో॥ దీపంజ్యోతి పరబ్రహ్మ దీపం సర్వతమోపహాం,
దీపేన సాధ్యతే సర్వం, సంధ్యాదీపం నమోస్తుతే॥

## —♦ శయనించునపుడు పఠించునది. ♦—

శ్లో॥ రామం స్కందం, హనూమంతం, వైనతేయంవృకోద
రం। శయనేయః స్మరేన్నిత్యం, దుస్వప్నం తస్యనశ్యతి॥

## —♦ అశ్వత్థ దర్శనము చేయునపుడు పఠించునది. ♦—

శ్లో॥ మూలతో బ్రహ్మరూపాయ, మధ్యతోవిష్ణురూపిణే,
అగ్రతశ్శివరూపాయ, వృక్షరాజాయ తే నమః॥

## —♦ తులసీ దర్శనము చేయునపుడు పఠించునది. ♦—

శ్లో॥ యన్మూలే సర్వతీర్థాని, యన్మధ్యే సర్వదేవతాః,
యదగ్రే సర్వవేదాశ్చ తులసీం, త్వాం, నమామ్యహం॥

—♦ భోజనాత్పరమందు, పఠించునది. ♦—

శ్లో॥ అగస్త్యం కుంభకర్ణంచ, శమ్యుంచ బడబానలం,
ఆహారపరిణామార్థం, స్మరామించ వృకోదరం॥

—♦ ఔషధసేవ చేయునపుడు పఠించునది. ♦—

శ్లో॥ ధన్వంత్రి గుణం గరుత్మంతం, ఫణిరాజంచ కౌస్తుభం,
అచ్యుతం చామృతం చంద్రం, స్మరేదౌషధకర్మణి॥

## శ్రీ జగన్నాథాష్టకము.

1. కదాచిత్కాళిందీ తటవిపిన సంగీతకవరో।
ముదాగోపీనారీ వదనకమలాస్వాదుమధుపః।
రమాశంభు బ్రహ్మామరపతి గణేశార్చితపదో।
జగన్నాథస్వామీ నయనపథగామీ భవతుమే॥
2. భుజే సవ్యే వేణుం శిరసి శిఖిపింఛం కటితటే।
దుకూలం నేత్రాంతే సహచర కటాక్షం విదధతే।
సదాశ్రీమ ద్బృందావనవసతి లీలాపరిచయో।
జగన్నాథస్వామీ॥
3. మహాంభోధేస్తీరే కనకరుచిరే నీలశిఖరే।
వసన్ప్రాసాదాంతస్సహజ బలభద్రేణ బలినా।
సుభద్రామధ్యస్థస్సకలసుర సేవావసరదో।
జగన్నాథస్వామీ॥

4. కథాపారావారస్సజల జలదశ్రేణి రుచిరో|
రమావాణీ సోమస్ఫురదమల పద్మోద్భవముఖైః|
సురేంద్రైరారాధ్యః శ్రుతిగణ శిఖాగీత చరితో|
జగన్నాథస్వామీ॥

5. రథారూఢో గచ్ఛన్పథి మిలితభూదేవ పటలైః|
స్తుతిప్రాదుర్భావం ప్రతిపద ముపాకర్ణ్య సదయః|
దయాసింధుర్బంధు స్సకల జగతాం సింధుసుతయా|
జగన్నాథస్వామీ॥

6. పరబ్రహ్మాపీడః కువలయదళోత్ఫుల్లనయనో|
నివాసీ నీలాద్రౌనిహిత చరణోనంత శిరసి|
రసానందో రాధా సరసవపు రాలింగన సుఖో|
జగన్నాథస్వామీ॥

7. నవైప్రార్థ్యం రాజ్యం నచ కనకతాం భోగవిభవం|
నయాచేహం రమ్యాం నిఖిలజనకామ్యాం వరవధూమ్|
సదాకాలే కాలే ప్రమథపతినా గీతచరితో|
జగన్నాథస్వామీ॥

8. హరత్వం సంసారం ద్రుతతరమసారం సురపతే|
హరత్వం పాపానాం వితతిమపరాం యాదవపతే|
అహోదీనానాథం నిహితమచలం నిశ్చితపదం|
జగన్నాథస్వామీ నయనపథగామీ భవతుమే॥

# శ్రీ అన్నపూర్ణాష్టకము.

1. నిత్యానందకరీ వరాభయకరీ సౌందర్య రత్నాకరీ।
నిర్ధూతాఖిల ఘోరపావనకరీ ప్రత్యక్షమాహేశ్వరీ।
ప్రాలేయాచలవంశపావనకరీ కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహికృపావలంబనకరే మాతాన్నపూర్ణేశ్వరీ॥

2. నానారత్నవిచిత్రభూషణకరీ హేమాంబరాడంబరీ।
ముక్తాహార విడంబమాన విలసద్వక్షోజకుంభాంతరీ।
కాశ్మీరాగరువాసితాంగరుచిరే కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహికృపా॥

3. యోగానందకరీ రిపుక్షయకరీ ధర్మైక నిష్ఠాకరీ।
చంద్రార్కానల భాసమాన లహరీ త్రైలోక్యరక్షాకరీ।
సర్వైశ్వర్యకరీ తపః ఫలకరీ కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహీ॥

4. కైలాసాచల కందరాలయకరీ గౌరీహ్యుమా శాంకరీ।
కౌమారీనిగమార్థగోచరకరీ హ్యోంకారబీజాక్షరీ।
మోక్షద్వారకవాటపాటనకరీ కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహికృపా॥

5. దృశ్యాదృశ్య విభూతిపావనకరీ బ్రహ్మాండ భాండోదరీ।
లీలానాటకసూత్రఖేలనకరే విజ్ఞాన దీప్తాంకురే।
శ్రీవిశ్వేశమనః ప్రమోదనకరీ కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహీ॥

6. ఆదిక్షాంత సమస్తవర్ణనకరీ శంభుప్రియే శాంకరీ|
కాశ్మీరే త్రిపురేశ్వరీ త్రిణయనీవిశ్వేశ్వరీ శ్రీధరీ|
స్వర్గద్వారకవాటపాటనకరీ కాశీపురాధీశ్వరీ|
భిక్షాందేహి॥

7. ఉర్వీసర్వజయేశ్వరీ జయకరీ మాతాకృపాసాగరీ|
నారీనీలసమానకుంతలధరీ నిత్యాన్నదానేశ్వరీ|
సాక్షాన్మోక్షకరీ సదాశుభకరీ కాశీపురాధీశ్వరీ|
భిక్షాందేహి॥

8. దేవీసర్వ విచిత్రరత్నరచితా దాక్షాయణీ సుందరీ|
వామాస్వాదుపయోధర ప్రియకరీసౌభాగ్యమాహేశ్వరీ|
భక్తాభీష్టకరీ దశాశుభకరీ కాశీపురాధీశ్వరీ|
భిక్షాందేహి॥

9. చంద్రార్కానలకోటి కోటిసదృశాచంద్రాంశుబింబాధరీ
చంద్రార్కాగ్నిసమానకుండలధరీ చంద్రార్కవర్ణేశ్వరీ|
మాలాపుస్తకపాశ సాంకుశధరీ కాశీపురాధీశ్వరీ|
భిక్షాందేహి॥

10. క్షత్రత్రాణకరీ సదాశివకరీ మాతాకృపాసాగరీ|
సాక్షాన్మోక్షకరీ సదాశివకరీ విశ్వేశ్వర శ్రీధరీ|
దక్షాక్రందకరీ నిరామయకరీ కాశీపురాధీశ్వరీ;
భిక్షాందేహి॥

11. అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణవల్లభే|
జ్ఞాన వైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాందేహిచ పార్వతి॥

12. మాతాచపార్వతీ దేవీ పితాదేవో మహేశ్వరః।
బాంధవాశ్శివ భక్తాశ్చ స్వదేశో భువనత్రయం॥

—♦ రామాయణ కథాసంగ్రహము ♦—

శ్లో॥ఆదౌరామ తపోవనాది గమనంహత్వామృగంకాంచనమ్
వైదేహీహరణం,జటాయు మరణం,సుగ్రీవసంభాషణమ్
వాలీనిగ్రహణం, సముద్రతరణం, లంకాపురీదాహనమ్।
పశ్చాద్రావణ కుంభకర్ణ హననం, త్వేతద్ధిరామా
యణమ్॥

—♦ శ్రీ లక్ష్మీదేవీ ప్రార్థనము. ♦—

శ్లో॥ లక్ష్మీంక్షీరసముద్రరాజ తనయాం శ్రీరంగధామేశ్వరీం
దాసీభూత సమస్త దేవవనితాం లోకైక దీపాంకురాం।
శ్రీమన్మంద కటాక్ష లబ్ధవిభవద్బ్రహ్మేంద్ర గంగాధరం,
త్వాంత్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుంద
ప్రియామ్॥

## శ్రీ రా జ రా జే శ్వ ర్య ష్ట క ము.

1. అంబా శాంభవి చంద్రమౌళి రబలాపర్ణా ఉమాపార్వతీ
కాళీహైమవతీశివాత్రిణయనీ కాత్యాయనీ భైరవీ।

# లక్ష్మీశారదా-గీతములు.

[illegible]నవ[illegible]నా శుభకరీ సామ్రాజ్యలక్ష్మీ ప్ర
చిద్రూపీ ప[illegible]తా భగవతీ శ్రీరాజ రాజేశ్వరీ॥

2. అంబా మో[illegible] దేవతా త్రిభువనీ ఆనంద సంధాయి
[illegible]ణి వేణు మురళీగాన ప్రియాలోలినీ|
[illegible] ఉడురాజ బింబవదనా ధూమ్రాక్షసంహారి
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీరాజ రాజేశ్వరీ॥

3. అంబా నూపురరత్న కంకణధరీ కేయూరహారావళీ
జాతీచంపక వైజయంతిలహరీ గ్రైవేయ వైరాజిత
వీణావేణు వినోదమండితకరా వీరాసనాసంస్థితా|
చిద్రూపీ॥

4. అంబా రౌద్రిణి భద్రకాళి బగళా జ్వాలాముఖీ వైష్ణవీ
బ్రహ్మాణీ త్రిపురాంతకీ సురనుతా దేదీప్యమానోజ్వల
చాముండాశ్రిత రక్షపోషజననీ దాక్షాయణీ వల్లవీ|
చిద్రూపీ-రాజేశ్వరీ॥

5. అంబా శూలధనుః కుశాంకుశధరీ అర్ధేందు బింబాధ
వారాహీ మధుకైటభ ప్రశమనీ వాణీ రమాసేవితే
మల్లాద్యాసురమూకదైత్యమథనీ మాహేశ్వరీచాంబి
చిద్రూపీ-రాజేశ్వరీ॥

6. అంబా సృష్టివినాశపాలనకరీ ఆర్యావిశంశోభితా|
గాయత్రీ ప్ర[illegible] సంధీకృ
ఓంకారీ వినుతాసు[illegible]ఉద్దండ దైత్యాపహ
చిద్రూపీ-రాజేశ్వరీ॥